News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

| సంపుటి : 05 | సంచిక :249 | ఖమ్మం | సోమవారం, అక్టోబర్ 12, 2026 | CK NEWS | పేజీలు : 08 |
|---|---|---|---|---|---|

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# హైదరాబాద్‌లో నీటి సంక్షోభం




- హైదరాబాద్‌లో పాతాళానికి భూగర్భ జలాలు
- గతేడాది కంటే మరింత లోతుకు నీటిమట్టం
- హైదరాబాద్‌లో భూగర్భ జలాల పరిస్థితి అంతకంతకూ దిగజారుతోంది
- ఈ ఏడాది భూగర్భజల మట్టాలు ఏకంగా **6.85** మీటర్ల మేర ఎక్కువ లోతుకు చేరినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.
- క్యూర్ పరిధిలోనూ తగ్గిన నీటి మట్టాలు

హైదరాబాద్

హైదరాబాద్ మహానగరంలో భూగర్భ జలాల పరిస్థితి రోజురోజుకూ ఆందోళనకరంగా మారుతోంది. నైరుతి రుతుపవనాల సీజన్ ముగిసినా భూగర్భజల మట్టాలు ఆశించిన స్థాయిలో పెరగకపోగా, గతేడాదితో పోలిస్తే మరింత లోతుకు పడిపోయాయి. ఈ పరిస్థితి నగరవాసులను కలవరపెడుతోంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో బోర్లు నీరు అందించలేని

వివరాలు 2లో..

# డబుల్ బొనాంజా!

- ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించే ఇందిరమ్మ బీమా పథకం
- పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం
- నవంబర్ 19న ఈ పథకానికి శ్రీకారం చుట్టనున్నారు
- రాష్ట్రంలోని సుమారు 1.15 కోట్ల కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వం స్పష్టం
- రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కోటి 6 లక్షల కుటుంబాలకు రూ.10 లక్షల వరకు వైద్య సాయం
- ఇందిరమ్మ బీమా పథకం అమల్లోకి వస్తే, కుటుంబ పెద్ద మరణించినా కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా రక్షణ



హైదరాబాద్

తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించే ఇందిరమ్మ బీమా పథకాన్ని త్వరలో ప్రారంభించనుంది. నవంబర్ 19న ఈ పథకానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ పథకాన్ని అమల్లోకి తీసుకురాబోతున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. కుటుంబానికి ఆదాయం సమకూర్చే పెద్ద వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే, ఆ కుటుంబానికి రూ.5 లక్షల బీమా సాయం అందించేలా ఈ పథకాన్ని రూపొందిస్తున్నామని ఆయన వివరించారు. రాష్ట్రంలోని సుమారు 1.15 కోట్ల కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం అని డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మంలో జరిగిన సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలు కూడా వెల్లడించారు. రాష్ట్రంలో కోటి 6 లక్షల కుటుంబాలకు చెందిన 3.42 కోట్ల మందికి ప్రతి నెలా 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 72 లక్షల మంది రైతులకు రైతు

వివరాలు 2లో..



## ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా భారత్

- 25 నగరాలకు మెట్రో సేవలు
- 13 వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- చెన్నై విమానాశ్రయంలో ప్రధానికి ఘన స్వాగతం
- 2014 నుంచి మన ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 11 రెట్లు పెరిగాయి
- తయారీ రంగంలో వృద్ధి వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయి
- పరిశ్రమలు, రవాణారంగం హబ్‌గా తమిళనాడు తయారవుతోంది
- రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యం.

## యాసంగి పంటలు వేయొద్దు..
# నీరు ఇవ్వలేం

- రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయి
- ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు ఎలాగైనా సాగునీరు అందించే ప్రయత్నం చేస్తాం
- కానీ రానున్న నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని రైతులు యాసంగి పంటలు సాగు చేయకుండా సహకరించాలి
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



ఖమ్మం

ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయ ని, దీంతో రానున్న రోజుల్లో సాగునీటితో పాటు తాగునీటి సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉందని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గ పర్యటన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు ఎలాగైనా సాగునీరు అందించే ప్రయత్నం చేస్తాం. కానీ రానున్న నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని రైతులు యాసంగి పంటలు సాగు చేయకుండా సహకరించాలని

వివరాలు 2లో..



## ఢిల్లీలో బారికేడ్లు తొలగించండి, మెట్రో నడపండి

- ఇంటర్నెట్‌పై ఆంక్షలు వద్దు: సుప్రీంకోర్టు
- ఢిల్లీలో అనవసర బారికేడ్ల తొలగింపునకు సుప్రీంకోర్టు ఆదేశం
- ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తప్ప మెట్రో, రైలు సేవలు ఆపవద్దని సూచన
- శాంతియుత నిరసనకారులను అక్రమంగా నిర్బంధించరాదని స్పష్టీకరణ
- నిరసనల వేళ ఆంక్షలపై దాఖలైన పిటిషన్లపై ప్రత్యేక విచారణ
- ఇంటర్నెట్, మెట్రో సేవలు పునరుద్ధరించామని కోర్టుకు తెలిపిన కేంద్రం



## ఆ చట్టాన్ని సవరించాల్సిందే

- పరీక్షల రోజుల్లో ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతులు నిలిపివేయాలి
- ఎన్‌టీఏ సంస్కరణలపై పార్లమెంటరీ కమిటీ
- ఎన్‌టీఏలో సంస్కరణలు, దాని బలోపేతంపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కీలక సూచనలు
- 'ఇన్విజిలేషన్ ఫార్మాలిటీల కోసం 15 నిమిషాల అదనపు సమయం'
- మోదీ సర్కార్ అహంకారం వీడాలి : కాంగ్రెస్

# ఓటు హక్కు కోల్పోయిన వారందరినీ తీసుకొస్తా

- ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదు
- సమగ్ర ప్రక్షాళన చేస్తే సరిగా చేయాలని డిమాండ్
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్
- అర్హులైన ఓటర్లకు అన్యాయం చేయొద్దు
- తేదీ, సమయం చెప్పండి
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్ల తొలగింపుపై సమాధానం ఇవ్వండి



హైదరాబాద్

ఓటు హక్కు కోల్పోయిన వారందరినీ తీసుకొస్తా తేదీ, సమయం చెప్పాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఓట్ల తొలగింపుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 'సర్'లో ఏవైనా తప్పులు జరిగితే వాటిని సరిదిద్దుకుందామని, బీజేపీ కార్యకర్తలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిస్తే ప్రజాస్వామ్యానికి మేలు జరిగేదని సూచించారు. కానీ సర్‌పై జరుగుతున్న ఆందోళనలను తప్పుబడుతూ, ఓటు హక్కు కోల్పోయిన వారు ఎవరైనా ఉన్నారా? అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ప్రశ్నించడం సరికాదని మంత్రి పొన్నం తీవ్రంగా మండిపడ్డారు. ఓటరు జాబితా సమగ్ర ప్రక్షాళన చేస్తే సరిగా

వివరాలు 2లో..




## ప్రభుత్వం భయపడుతోంది

- అందుకే సీఈసీపై పోరాటాన్ని తమపైకి మళ్లించుకుంది
- సీఈసీకి వ్యతిరేక నిరసనను ప్రభుత్వం తమపైకి మళ్లించుకుంటోంది
- గత 72 గంటల్లో దేశంలో ఎమర్జెన్సీని మించిన అరాచకం చూశాం
- మోదీ, అమిత్ షా ఆదేశాలతోనే ఎన్నికల సంఘం పనిచేస్తోంది
- సీజేపీ వ్యవస్థాపకుడి కుటుంబ విషాదంలో ఢిల్లీ పోలీసుల తీరు అమానుషం
- తమ పోరాటానికి మద్దతిచ్చిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు

# రోబోటిక్ టెక్నాలజీ వల్ల శస్త్రచికిత్స తర్వాత త్వరగా కోలుకుంటారు



హైదరాబాద్‌లోని తాజ్ వివాంతా వేదికగా అమోర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటాలజీ ఆధ్వర్యంలో వైద్య నిపుణుల కోసం ఒక ప్రత్యేక సదస్సు ఘనంగా జరిగింది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ సర్జన్లు, గ్యాస్ట్రోఎంటాలజిస్టులు, వైద్య నిపుణులు ఈ సమావేశంలో పాల్గొని ఆధునిక శస్త్రచికిత్స విధానాలు, క్లినికల్ ఆధారాలు, జీవక్రియ (మెటబాలిక్), జీర్ణకోశ సమస్యలకు మెరుగైన వైద్య సేవలపై చర్చించారు.
దక్షిణ భారతదేశంలోని నగరాల్లో మారుతున్న జీవనశైలి కారణంగా జీవక్రియ సంబంధిత వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని ఈ సైంటిఫిక్ వేదిక ఆందోళన వ్యక్తం చేసింది. హైదరాబాద్‌లో అధిక బరువు (ఒబెసిటీ), మెటబాలిక్ సిండ్రోమ్, ప్రారంభ దశలోనే వస్తున్న టైప్-2 డయాబెటిస్ (డయాబెసిటీ) విపరీతంగా పెరుగుతున్నాయని హెల్త్ నిపుణులు తెలిపారు. తాత్కాలిక బరువు నియంత్రణ పద్ధతుల నుంచి శాస్త్రీయ ఆధారిత, శాశ్వత శస్త్రచికిత్స పరిష్కారాల వైపు రోగులు మారాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు.

**దీర్ఘకాలిక సమస్యల నుంచి పూర్తి ఉపశమనం పొందవచ్చు**

ఈ సదస్సులో అమోర్ ఆసుపత్రి సర్జికల్ గ్యాస్ట్రోఎంటాలజీ, మినిమల్ యాక్సెస్ అండ్ బేరియాట్రిక్ సర్జరీ విభాగాల డైరెక్టర్ డాక్టర్ వై. కృష్ణ మోహన్ "ఎవిడెన్స్-బేస్డ్ ఒబెసిటీ సర్జరీ: కరెంట్ సినారియోస్" అనే అంశంపై కీనోట్ ప్రసంగం చేశారు. ఆధునిక లాపరోస్కోపిక్, రోబోటిక్ సర్జరీలు తీవ్రమైన ఊబకాయం, దానితో ముడిపడి ఉన్న ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగుల జీవితాలను ఎలా మెరుగుపరిచాయో ఆయన వివరించారు. రోబోటిక్ టెక్నాలజీ వల్ల శస్త్రచికిత్స సమయంలో సమస్యలు తగ్గి, త్వరగా కోలుకోవడానికి వీలవుతుందని తెలిపారు. స్లీవ్ గ్యాస్ట్రెక్టమీ, రూక్స్-ఎన్-వై గ్యాస్ట్రిక్ బైపాస్ వంటి చికిత్సల ద్వారా టైప్-2 డయాబెటిస్, రక్తపోటు, నిద్రలో శ్వాస సమస్యలు (స్లీప్ అప్నియా), ఫ్యాటీ లివర్ వ్యాధి (ఎన్?ఏఎఫ్?ఎల్?డీ) వంటి దీర్ఘకాలిక సమస్యల నుంచి పూర్తి ఉపశమనం పొందవచ్చని స్పష్టమైన ఆధారాలతో వివరించారు. "హైదరాబాద్ లాంటి వేగవంతమైన నగర జీవితంలో ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వల్ల మెటబాలిక్ ముప్పు పెరుగుతోంది. బేరియాట్రిక్ సర్జరీని కేవలం అందం కోసం చేసుకునేదిగా కాకుండా, ఒక అత్యవసరమైన, శాస్త్రీయ ఆధారిత చికిత్సగా గుర్తించాలి" - డాక్టర్ వై. కృష్ణమోహన్, అమోర్ ఆసుపత్రి సర్జికల్ గ్యాస్ట్రోఎంటాలజీ, మినిమల్ యాక్సెస్ అండ్ బేరియాట్రిక్ సర్జరీ విభాగాల డైరెక్టర్ డాక్టర్ వై.కృష్ణమోహన్ భారతీయ బేరియాట్రిక్ సర్జరీ రంగంలో ప్రముఖులు. 2005లో దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి బేరియాట్రిక్ సర్జరీని ఆయన నిర్వహించారు. గడిచిన 20 ఏళ్లలో దాదాపు 3,500 బేరియాట్రిక్ శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ అధునాతన వైద్య కార్యక్రమాల వెనుక ఉన్న క్లినికల్ దృక్పథాన్ని వివరించారు.
"అధునాతన బేరియాట్రిక్ ప్రొసీజర్లు, హై-రిస్క్ కేసులను సురక్షితంగా నిర్వహించడానికి అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, నిపుణులైన వైద్య బృందాలు ఎంతో అవసరం. మల్టీ డిసిప్లినరీ టీమ్ సపోర్ట్, ప్రపంచ స్థాయి వసతులు, అత్యాధునిక శస్త్రచికిత్స పరికరాలను సమన్వయం చేయడం ద్వారానే ఇలాంటి ప్రత్యేక యూనిట్లను విజయవంతంగా నిర్వహించగలం. ఈ సమగ్ర విధానం ద్వారా అమోర్ ఆసుపత్రిలో వైద్య ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్తాం" ఈ సర్జికల్ చర్చలకు కొనసాగింపుగా, సర్జికల్ గ్యాస్ట్రోఎంటాలజిస్ట్ డాక్టర్ అభినయ రాటకొండ "డిసీజ్ బర్డెన్, మెటబాలిక్ రిస్క్, ఛేంజింగ్ పర్స్పెక్టివ్స్" అనే అంశంపై ప్రసంగించారు. పట్టణ ప్రాంతాల్లో మెటబాలిక్ సిండ్రోమ్ ప్రభావం, కొత్త డయాగ్నోస్టిక్ పద్ధతులు, సమగ్ర చికిత్స విధానాలపై వైద్యులకు అవగాహన కల్పించారు. ఈ అధికారిక ఉపన్యాసాల అనంతరం జరిగిన ప్యానెల్ చర్చలో వైద్యులు క్లిష్టమైన కేసులను సమీక్షించుకోవడంతో పాటు, రోగుల సంరక్షణకు సంబంధించి తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# రేవంత్ ఎలివేషన్ మామూలుగా లేదుగా



**హైదరాబాద్** : కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచి ఇప్పటివరకు రేవంత్ రెడ్డి దూకుడుగానే వెళ్తున్నారు. పిసిసి అధ్యక్షుడిగా.. పార్లమెంటు సభ్యుడిగా.. ముఖ్యమంత్రిగా ఇలా భిన్న రకాల పాత్రలను పోషించారు. అందులో విజయవంతమయ్యారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మహాసముద్రం లాంటిది. కాళ్లలో కట్టెలు పెట్టేవారు పెడుతూనే ఉంటారు. ఇబ్బంది పెట్టేవారు పెడుతూనే ఉంటారు. కాకపోతే వాటిని అధిగమించి ఆ స్థాయిలోకి రావడం అంటే మామూలు విషయం కాదు. దీనిని రేవంత్ రెడ్డి విజయవంతంగా పూర్తి చేశారు.ఇటీవల ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ భేటీ జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. వారంతా కూడా సర్ నిబంధన మీద తీవ్రంగా చర్చించారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రూప్ ఫోటో దిగారు. ఈ ఫోటో చాలా ఆలస్యంగా సోషల్ మీడియాలోకి వచ్చింది. అందులో కేరళ ముఖ్యమంత్రి.. కర్ణాటక ముఖ్యమంత్రి.. రాహుల్ గాంధీ.. సోనియాగాంధీ.. ప్రియాంక గాంధీ.. మల్లికార్జున కార్గే వంటి వారు ఉన్నారు. వారందరూ కలిసి గ్రూప్ ఫోటో దిగారు. గ్రూప్ ఫోటోలో రేవంత్ రెడ్డి మాత్రమే తన స్వాగ్ చూపించారు. కాలు మీద కాలు వేసుకుని కే జి ఎఫ్ ఎలివేషన్ ను కళ్ళ ముందు కనిపించేలా చేశారు.రేవంత్ రెడ్డి మొదట్లో కాస్త అధిష్టానం వైఖరి వల్ల ఇబ్బంది పడ్డారు. అధిష్టానం కూడా ఆయనను ఇబ్బంది పెట్టింది. కొన్ని విషయాలలో రేవంత్ రెడ్డి మాట చెల్లుబాటు కాలేదు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో గులాబీ పార్టీ తీవ్రస్థాయిలో రేవంత్ రెడ్డి మీద వ్యతిరేక కథనాలను ప్రసారం చేసింది. సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా కామెంట్లు పెట్టింది. ఆ తర్వాత రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని తన దారికి తెచ్చుకున్నారు. కేరళలో ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించారు. కర్ణాటక రాష్ట్రంలో ప్రభుత్వ పెద్దలను కలిసి రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించుకునేలా చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడారు. ఒకరకంగా నేషనల్ పాలిటిక్స్ లో రేవంత్ రెడ్డి ఎక్స్పోజ్ అవుతున్నారు. మరోసారి తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత నేషనల్ పాలిటిక్స్ లోకి వెళ్లి పోతానని ఇటీవల కాలంలో రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. దీనికి తగ్గట్టుగానే రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఇటీవల అస్సాంలో ఓ పత్రిక నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. తన రాజకీయ వ్యవహారాలను బయటపెట్టారు.ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎన్నికల నిబంధనలను మొహమాటం లేకుండా వ్యతిరేకించారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే తన లక్ష్యమని ప్రకటించారు. అంతేకాదు నరేంద్ర మోడీ పరిపాలన విధానాన్ని బ్రిటిష్ పరిపాలన విధానంతో పోల్చి విమర్శించారు. తద్వారా రేవంత్ రెడ్డి బిజెపితో యుద్ధమే అన్నట్టుగా సంకేతాలు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గులాబీ పార్టీ.. బిజెపి దోస్తీ వ్యవహారం సాగుతోందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కాలు మీద కాలు వేసుకుని కూర్చున్న ఫోటోను ఆయన అభిమానులు సోషల్ మీడియాలో విపరీతంగా సర్కులేట్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మీద రేవంత్ రెడ్డికి పట్టు పెరిగిపోయిందని.. ఇక ఆయనకు డోకా లేదని కామెంట్లు చేస్తున్నారు.

# గోవా-హైదరాబాద్ డ్రగ్స్ నెట్‌వర్క్‌పై పోలీసుల ఉక్కుపాదం



గోవా నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు అనుమానిస్తున్న నెట్‌వర్క్‌పై తెలంగాణ పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ క్రమంలో ఈగల్ బృందం, హైదరాబాద్ సిటీ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి, పరారీలో ఉన్న నిందితుడు కస్టోడియో ఫెర్నాండెస్ అలియాస్ క్రిస్టీని గోవాలో అరెస్టు చేశారు. పంజాగుట్ట డ్రగ్స్ కేసు విచారణలో గోవాతో సంబంధాలు బయటపడటంతో పోలీసులు ఆ దిశగా ప్రత్యేక దృష్టి సారించారు. నిందితుడు గోవాలో ఉన్నట్లు సమాచారం అందడంతో పక్కా ప్రణాళిక ప్రకారం అతడిని అదుపులోకి తీసుకున్నారు.

**పంజాగుట్ట కేసుతో వెలుగులోకి గోవా లింకులు**

గతంలో పంజాగుట్ట పోలీసులు నిర్వహించిన దర్యాప్తులో 13 గ్రాముల ఎండీఎంఏ, 7 గ్రాముల చరస్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు విచారణలో భాగంగా డ్రగ్స్ సరఫరా వెనక ఉన్న వ్యక్తులు, వారి మధ్య సంబంధాలు, నగదు లావాదేవీలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. గోవా నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకొచ్చి విక్రయిస్తున్నారా? ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉంది? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది.

**తెలంగాణకు చెందిన 25 మందికిపైగా వ్యక్తుల వివరాల సేకరణ**

నిందితుడి మొబైల్ ఫోన్‌లో హైదరాబాద్‌కు చెందిన పలువురి పేర్లు, ఫోన్ నంబర్లను పోలీసులు గుర్తించినట్లు సమాచారం. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న తెలంగాణకు చెందిన 25 మందికి పైగా వ్యక్తుల వివరాలను సేకరించారు. అయితే జాబితాలో పేర్లు ఉన్నంత మాత్రాన వారంతా నేరానికి పాల్పడినట్లు భావించలేమని, వారి పాత్రపై దర్యాప్తు ద్వారా స్పష్టత రావాల్సి ఉందని అధికారులు తెలిపారు.

**మొబైల్ డేటా, బ్యాంకు లావాదేవీలపై నిఘా**

నిందితుడి మొబైల్ ఫోన్ డేటా, బ్యాంకు లావాదేవీలను విశ్లేషిస్తూ పోలీసులు కీలక ఆధారాల కోసం ప్రయత్నిస్తున్నారు. గోవా నుంచి హైదరాబాద్‌కు వచ్చి డ్రగ్స్ సరఫరా చేసి, నగదు వసూలు చేసినట్లు అనుమానిస్తున్న వ్యక్తులను కూడా విచారిస్తున్నారు. డ్రగ్స్ కొనుగోలుదారులు, సరఫరాదారుల మధ్య జరిగిన ఫోన్ సంభాషణలు, ఆర్థిక లావాదేవీలు ఈ కేసులో కీలకంగా మారే అవకాశం ఉంది.

**ఇతర నగరాలకూ విస్తరించిన దర్యాప్తు**

గోవాతో పాటు బెంగళూరు, ముంబయి, ఢిల్లీ తదితర నగరాల్లోని అనుమానిత సరఫరాదారులు, కొనుగోలుదారుల వివరాలపైనా అధికారులు నిఘా పెట్టారు. ఈ నెట్‌వర్క్ వెనక ఉన్న ప్రధాన వ్యక్తులను గుర్తించడం, డ్రగ్స్ సరఫరా మార్గాలను ఛేదించడం పోలీసుల లక్ష్యంగా ఉంది. రానున్న రోజుల్లో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడేందుకు ఇలాంటి అక్రమ సరఫరా వ్యవస్థలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## 'ఓటు హక్కు కోల్పోయిన వారందరినీ తీసుకొస్తా'

-మొదటిపేజీ తరువాయి

చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు పలికారు. ఓటు కోసం కొట్లాడే వారిని దూషించడం తగదన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలన్న మంత్రి, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చూడటం ఎన్నికల సంఘం బాధ్యత అని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఓట్లు తొలగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్న క్రమంలో ఎన్ని ఓట్లు తొలగించారు? వాటిలో అనర్హులైన వారి ఓట్లు ఎన్ని? అర్హులైన వారి ఓట్లు పొరపాటున తొలగించారా? అనే అంశాలపై స్పష్టమైన వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఓట్ బచావో, దేశ్ బచావో నినాదంతో పోరాడాల్సిన అవసరం వచ్చిందని మంత్రి పొన్నం అన్నారు.
"బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఇదే నా సవాల్. ఓటు కోల్పోయిన వారిని తీసుకొస్తా. తేదీ, సమయం చెప్పండి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్ల తొలగింపుపై సమాధానం ఇవ్వండి. దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓట్లు తొలగించారు. హైదరాబాద్‌లో 40 లక్షల ఓట్లు పోయాయి. రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల ఓట్ల సవరణ పేరుతో తీసేశారు. ఓట్ల తొలగింపుపై రికార్డులను పరిశీలించి ప్రజలకు వాస్తవాలు చెప్పాలి. ఓటర్ల జాబితాలో ఏమైనా తప్పులుంటే వాటిని సరిదిద్దుకుందాం. మా నాన్న పేరులో చిన్న తేడా చూపి, నా ఓటు తొలగించే ప్రయత్నం జరిగింది."
ఎస్ఐఆర్ పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓట్లు తొలగించారని మంత్రి పొన్నం ఆరోపించారు. తెలంగాణలోనే 70 లక్షల ఓట్లు, కేవలం ఒక్క హైదరాబాద్‌లోనే 40 లక్షల ఓట్లు పోయాయన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సమగ్ర ప్రక్షాళనను సరిగా చేయాలని, అంతేగానీ ఓటు కోసం కొట్లాడే వారిని దూషించడం తగదని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన వారికి అన్యాయం జరగకూడదని పేర్కొన్నారు.
ఓటు కోల్పోయిన వారిని ఒక్కరినైనా తీసుకురాగలరా?
సర్ ప్రక్రియపై కాంగ్రెస్ నాయకులు లేని పోని ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు శనివారం తెలంగాణ ప్రభుత్వాన్ని నిలదీశారు. రాష్ట్రంలోని ఓటరు జాబితా నుంచి పేరు డిలీట్ అయిన ఒక్క ఓటరునైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల ముందుకు తీసుకురాగలరా? అని ప్రశ్నించడంతో నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ దీటుగా స్పందించారు.

## యాసంగి పంటలు వేయొద్దు.. నీరు ఇవ్వలేం

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం తరఫున విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావం కేవలం తెలంగాణకే పరిమితం కాదు. మన దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఈ ప్రభావం ఉండే అవకాశం ఉంది. దానివల్ల ప్రజలందరూ విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి. నీటి కొరత పరిస్థితులను రైతులు అర్థం చేసుకుని రెండో పంట వేయకుండా ఉండాలని మంత్రి కోరారు.

## డబుల్ బొనాంజా!

-మొదటిపేజీ తరువాయి

భరోసా, 53 లక్షల మందికి గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్, 43 లక్షల మందికి చేయూత పింఛన్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కోటి 6 లక్షల కుటుంబాలకు రూ.10 లక్షల వరకు వైద్య సాయం అందుతోందని, 12.5 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి దశలో 4.5 లక్షల ఇళ్లు, రెండో దశలో మరో 2.5 లక్షల ఇళ్లు మంజూరు చేస్తున్నామని, హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ బీమా పథకం అమల్లోకి వస్తే, కుటుంబ పెద్ద మరణించినా కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా రక్షణ కలుగుతుందన్నారు. ప్రీమియం పూర్తిగా ప్రభుత్వమే చెల్లించనుందని పేర్కొన్నారు. ఈ పథకంతో పాటు రాజీవ్ యువ వికాసం పథకాన్ని కూడా నవంబర్ 19న ప్రారంభించనున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ఆర్థిక భద్రత కల్పిస్తూ ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం అన్నారు.

## హైదరాబాద్‌లో నీటి సంక్షోభం

-మొదటిపేజీ తరువాయి



పరిస్థితులు నెలకొంటుండగా, నీటి అవసరాల కోసం ట్యాంకర్లపై ఆధారపడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. రానున్న రోజుల్లో నీటి సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశాలున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.
హైదరాబాద్‌లో భూగర్భ జలాల పరిస్థితి ఎంతగా దిగజారిందో గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గతేడాది సెప్టెంబర్ చివరితో పోలిస్తే ఈ ఏడాది భూగర్భజల మట్టాలు ఏకంగా 6.85 మీటర్ల మేర ఎక్కువ లోతుకు చేరాయి. ఆగస్టుతో పోల్చినా సెప్టెంబర్ చివరికి భూగర్భ జలాలు మరింత తగ్గాయి. ప్రస్తుతం సగటున 11.58 మీటర్ల లోతులో నీటి మట్టాలు నమోదవుతున్నాయి. నగర పరిధిలోని 76 శాతానికిపైగా ప్రాంతాల్లో భూగర్భ జలాలు 10 మీటర్ల కంటే ఎక్కువ లోతుకు పడిపోయాయి. కేవలం 24 శాతం ప్రాంతాల్లో మాత్రమే 10 మీటర్లు లేదా అంతకంటే తక్కువ లోతులో నీరు అందుబాటులో ఉంది. దీంతో బోర్ల ద్వారా నీటిని పొందడం కష్టతరమవుతోంది.

**క్యూర్ పరిధిలోనూ తగ్గిన నీటి మట్టాలు**

హైదరాబాద్ పట్టణ ప్రాంత అభివృద్ధి పరిధి (క్యూర్)లోని 49 మండలాల్లో వర్షపాతం లోటు భూగర్భజలాలపై ప్రభావం చూపుతోంది. సెప్టెంబరు చివరి నాటికి సాధారణంగా 619 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 457 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. అంటే ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో భూగర్భజలాల పునరుద్ధరణకు ఆటంకం ఏర్పడింది. ఆగస్టుతో పోలిస్తే సెప్టెంబరు చివరికి నీటి మట్టాలు మరో 0.38 మీటర్లు తగ్గాయి

**ఈ ప్రాంతాల్లో తీవ్ర ప్రభావం**

కూకట్‌పల్లి, అమీర్‌పేట, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, శంకర్‌పల్లి, కేపీహెచ్‌బీ, కుత్బుల్లాపూర్, సరూర్‌నగర్, జీడిమెట్ల, ఎస్సార్‌నగర్, దుండిగల్, చెంగిచెర్ల, ఫతుల్లాగూడ, హఫీజ్‌పేట, రామంతాపూర్ తదితర ప్రాంతాల్లో భూగర్భజలాలు గణనీయంగా తగ్గాయి. ఈ ప్రాంతాల్లో బోర్లపై ఆధారపడే కుటుంబాలు నీటి లభ్యతపై ఆందోళన చెందుతున్నాయి. అపార్ట్‌మెంట్లు, నివాస సముదాయాల్లోనూ నీటి సరఫరా నిర్వహణ కీలకంగా మారుతోంది.

**ట్యాంకర్లకు పెరుగుతున్న డిమాండ్**

భూగర్భ జలాల పతనం ప్రభావం జలమండలి ట్యాంకర్ల బుకింగ్‌లపై స్పష్టంగా కనిపిస్తోంది. సాధారణంగా అక్టోబర్ మొదటి వారంలో రోజుకు 3,000 నుంచి 3,500 ట్యాంకర్లు బుక్ అవుతుంటాయి. అయితే ప్రస్తుతం ఈ సంఖ్య సగటున 5,500కు చేరింది. కొన్ని రోజుల క్రితం ఏకంగా 6,500 ట్యాంకర్ల వరకు బుకింగ్‌లు నమోదయ్యాయి. దీంతో నీటి అవసరాలు తీర్చుకోవడానికి ట్యాంకర్లపై ఆధారపడే వారి సంఖ్య పెరుగుతోందని అర్థమవుతోంది.

**నీటి పొదుపే పరిష్కారం**

భూగర్భ జలాలపై ఒత్తిడి తగ్గించేందుకు వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, నీటి వృథాను అరికట్టడం వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. భవనాలు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాల్లో వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలి. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు, భూగర్భజలాల పునరుద్ధరణకు ప్రభుత్వ సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలి. ఇప్పటి నుంచే తగిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో హైదరాబాద్‌లో నీటి సంక్షోభం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.

# ఎల్లికట్ట అంబ భవానీ మాత శరన్నవరాత్రులు ప్రారంభం

- మొదటిరోజు అభిషేకం నిర్వహించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు
- ప్రజలందరికీ శుభం కలగాలని అమ్మవారిని ప్రార్థించిన నవీన్ రెడ్డి





**సి కే న్యూస్ షాద్ నగర్ :అక్టోబర్ 11:** ఫరూఖ్‌నగర్ మండలం ఎల్లికట్ట గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ అంబ భవానీ మాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక ప్రాశస్త్యం కలిగిన ఎల్లికట్ట భవానీ మాత క్షేత్రాన్ని నవరాత్రుల వేళ దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. జగన్మాత అంబ భవానీ దేవి కరుణాకటాక్షాలతో ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివస్తున్న భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్న ఆలయ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్లికట్ట సర్పంచ్ వాకిటి నవకిరణి నర్సింహ, మాజీ సర్పంచ్ సాయి యాదవ్, పోమాల్‌పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య, పలమకుల చెన్నయ్య, మాజీ సర్పంచ్ నాగర్‌కుంట ఉమా ప్రవీణ్ రెడ్డి, అప్పారెడ్డిగూడ మాజీ సర్పంచ్ జేకే నర్సింహ, వెల్జర్ల మాజీ ఎంపీటీసీ అశోక్ రెడ్డి, ఆలయ చైర్మన్ చంద్రయ్య, మాజీ చైర్మన్లు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు శేరి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రుల ప్రారంభోత్సవం సందర్భంగా పూజలు నిర్వహించిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు



**సికె.న్యూస్. నేరేడుగొండ** నెరడిగొండ మండలంలోని తన స్వగ్రామం రాజురలో గల జగదాంబ దేవి ఆలయంలో ఆదివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి నవరాత్రుల ప్రారంభోత్సవం సందర్భంగా మొదటి రోజు బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో ఉన్న దుర్గాదేవి విగ్రాహానికి పంచామృతం మరియు 11 ఓషధులతో మహాస్నపనం చేసి దర్శించుకున్నారు. బోథ్ నియోజకవర్గ ప్రజలపై ఆ దేవి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## భవాని మాత ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు

- భవాని మాత అనుగ్రహంతో ప్రజలందరికి మంచి జరగాలి
- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 11:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం పరిధిలోని ఎలికట్ట భవాని మాత దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ఫరూఖ్‌నగర్ మండలం ఎల్లికట్ట గ్రామంలో కొలువై ఉన్న ప్రసిద్ధ శ్రీ అంబా భవానీ మాత ఆలయాన్ని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు మరియు కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో వెలిసిన దేవికి ఆయన ప్రత్యేక అభిషేకం,పూజలు,అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,చారిత్రక మరియు ఆధ్యాత్మిక విశిష్టత కలిగిన ఎల్లికట్ట భవానీ మాత క్షేత్రాన్ని దేవి నవరాత్రుల వేళ దర్శించుకోవడం ఎంతో సంతోషకరమని,ఆ జగన్మాత భవానీ దేవి కరుణాకటాక్షాలతో ప్రజలందరికీ అంతా మంచి జరగాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నిండాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయానికి పోటెత్తుతున్న భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్లికట్ట సర్పంచ్ వాకిటి నవకిరని నర్సిమ,మాజీ సర్పంచ్ సాయి యాదవ్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య,పలమకుల చెన్నయ్య,మాజీ సర్పంచ్ నాగర్ కుంట ఉమా ప్రవీణ్ రెడ్డి,అప్పరెడ్డి గూడ మాజీ సర్పంచ్ జెకే నర్సింహా,వెల్జర్ల మాజీ ఎంపిటిసి అశోక్ రెడ్డి,ఆలయ చైర్మన్ చంద్రయ్య,మాజీ చైర్మన్లు మరియు కమిటీ సభ్యులు, నాయకులు శేరి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో వైద్య నిర్లక్ష్యంపై కలకలం!

- దాదాజీ క్లినిక్‌లో చికిత్స వికటించిందంటూ జర్నలిస్ట్ ఆరోపణ
- రూ.20 వేలు వసూలు చేసి.. పరిస్థితి విషమించడంతో పెద్దాసుపత్రికి వెళ్లాలని సూచించారంటూ బాధితుడి ఆవేదన
- క్లినిక్‌పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్






**సి కే న్యూస్ షాద్ నగర్ :అక్టోబర్ 11:**షాద్‌నగర్ పట్టణంలో వైద్య చికిత్సల నిర్వహణ, క్లినిక్‌లపై అధికారుల పర్యవేక్షణ అంశాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. నందిగామ మండలానికి చెందిన జర్నలిస్ట్ జాంగిలి సురేందర్‌కు షాద్‌నగర్‌లోని పరమేశ్వర థియేటర్ రోడ్డులో ఉన్న దాదాజీ క్లినిక్‌లో అందించిన చికిత్స వికటించిందన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఈ ఘటనపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని బాధితుడు కోరుతున్నాడు.

### రూ.20 వేలు చెల్లించినా ఉపశమనం లేదంటూ ఆవేదన

బాధితుడు జాంగిలి సురేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మొలల సమస్యతో బాధపడుతున్న ఆయన దాదాజీ క్లినిక్‌ను ఆశ్రయించారు. క్లినిక్ నిర్వాహకుడు డాక్టర్ ఎస్. సైదల్లి చికిత్స ద్వారా సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి రూ.20 వేలు తీసుకున్నారని ఆరోపించారు. అయితే చికిత్స అనంతరం తన ఆరోగ్యం మెరుగుపడకపోగా, మలవిసర్జన చేయడంలోనూ తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

### పరిస్థితి విషమించడంతో పెద్దాసుపత్రికి వెళ్లాలని సూచన

చికిత్స అనంతరం సమస్యలు తీవ్రమవడంతో క్లినిక్ నిర్వాహకులను సంప్రదించగా, ఎనిమా ఇచ్చి ఉస్మానియా లేదా గాంధీ ఆసుపత్రికి వెళ్లాలని సూచించినట్లు బాధితుడు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితిపై తీవ్ర ఆందోళనకు గురవుతున్నానని తెలిపారు. తదుపరి చికిత్సకు భారీగా ఖర్చు అయ్యే అవకాశం ఉందని వైద్యులు చెప్పినట్లు బాధితుడి వాదన. అయితే చికిత్సలో నిజంగా వైద్యపరమైన నిర్లక్ష్యం జరిగిందా? సమస్యలకు కారణాలేమిటి? అనే అంశాలు నిపుణుల వైద్య పరీక్షలు, అధికారిక విచారణతోనే తేలాల్సి ఉంది.

### హోమియోపతి అర్హతతో శస్త్రచికిత్సలు చేయవచ్చా?

క్లినిక్ నిర్వాహకుడికి ఉన్న వైద్య అర్హతలు, క్లినిక్ రిజిస్ట్రేషన్, అక్కడ నిర్వహించిన చికిత్సల స్వరూపంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఐ.ఎ.వీ.ూ. అర్హత కలిగిన వైద్యుడు ఏ విధమైన చికిత్సలు నిర్వహించవచ్చు? శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు అవసరమైన అర్హతలు, అనుమతులు ఉన్నాయా? అనే అంశాలను వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది. సంబంధిత చట్టాలు, వైద్య మండళ్ల నిబంధనలకు విరుద్ధంగా చికిత్సలు నిర్వహించినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

పట్టణంలో వైద్య సేవలు అందిస్తున్న క్లినిక్‌ల రిజిస్ట్రేషన్లు, వైద్యుల అర్హతలు, చికిత్సా విధానాలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా శస్త్రచికిత్సలు నిర్వహించే కేంద్రాల్లో అవసరమైన వైద్య సదుపాయాలు, పరిశుభ్రత, అత్యవసర చికిత్సా ఏర్పాట్లు ఉన్నాయా లేదా అన్నది పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.

### సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

దాదాజీ క్లినిక్‌లో జరిగిన చికిత్సపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితుడికి తగిన వైద్య సహాయం అందేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. క్లినిక్‌కు సంబంధించిన అనుమతులు, నిర్వాహకుడి అర్హతలు, చికిత్సా రికార్డులను పరిశీలించి, ఉల్లంఘనలు నిర్ధారణ అయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఈ ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. రోగుల ప్రాణాలు, ఆరోగ్య భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మహిళలు, చిన్నారుల భద్రతకు షీ టీం నిరంతర కృషి



- నెలవారీ నివేదికలో 136 ఫిర్యాదులపై స్పందన
- 117 ఈ-పెట్టి కేసులు, 5 ఎఫ్ఐఆర్‌ల నమోదు
- 2 బాల్యవివాహాలను అడ్డుకుని, 48 అవగాహన కార్యక్రమాల నిర్వహణ
- 163 హాట్‌స్పాట్లలో ఆకస్మిక తనిఖీలు.. 49 గ్రామాల్లో పర్యటనలు
- ఉత్తమ ప్రతిభ కనబరిచిన షీ టీం సిబ్బందికి నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలు
- మహిళలు, చిన్నారులు ఎలాంటి వేధింపులకు గురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్:**ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మహిళలు, చిన్నారులు, విద్యార్థినుల భద్రతకు షీ టీం, పోలీస్ అక్క బృందాలు నిరంతరం కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, వేధింపులకు గురయ్యే బాధితులకు అండగా నిలవాలని, ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. శనివారం పోలీసు ముఖ్య కార్యాలయంలో షీ టీం మరియు పోలీస్ అక్క బృందం చే నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. షీ టీం నెలవారీ నివేదిక ప్రకారం మొత్తం 136 ఫిర్యాదులు అందగా, వాటిపై స్పందించి 117 ఈ-పెట్టి కేసులు, 5 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. వేధింపులకు పాల్పడే వ్యక్తులను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, బాధితులకు తగిన సహాయ సహకారాలు అందించారు. మహిళలు, విద్యార్థినులు ఎక్కువగా సంచరించే ప్రాంతాలు, పాఠశాలలు, కళాశాలలు, షాపింగ్ మాల్స్, హోటళ్లు, విద్యాసంస్థలు తదితర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలోని వివిధ హాట్‌స్పాట్లలో 163 ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నెలరోజుల వ్యవధిలో 49 గ్రామాలను సందర్శించి మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతూ, నెలలో రెండు బాల్యవివాహాలను అడ్డుకోవడంలో షీ టీం బృందాలు కీలక పాత్ర పోషించాయి. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరిస్తూ, ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే స్పందించాలని ఎస్పీ సూచించారు. మహిళలు, చిన్నారులు పాఠశాలల్లో, కళాశాలల్లో, పని ప్రదేశాల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఎలాంటి వేధింపులకు గురైనా, ఈవ్ టీజింగ్ లేదా బ్యాడ్ టచ్ వంటి ఘటనలు ఎదురైనా భయపడకుండా పోలీస్ అక్క లేదా షీ టీం బృందాలను సంప్రదించాలని తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతకు భంగం కలిగించే వ్యక్తులపై ఎలాంటి ఉపేక్ష లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా మహిళల భద్రత, బాల్యవివాహాల నివారణ, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై 48 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినులు, మహిళలు తమ వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని, ఫొటోలు, వీడియోల దుర్వినియోగం లేదా ఆన్‌లైన్ వేధింపులు ఎదురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన షీ టీం, పోలీస్ అక్క సిబ్బందిని ఎస్పీ అభినందించి, నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలు అందజేసి ప్రోత్సహించారు. మహిళలు, చిన్నారుల రక్షణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఎలాంటి వేధింపులు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనా షీ టీం నంబర్ 8712659953 లేదా డయల్ 100/112కు సంప్రదించాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతూ, బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యులు ఏఎస్ఐ సుశీల, హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ, పోలీస్ అక్క సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శబరి మాత ఆశ్రమాన్ని దర్శించుకున్న బలరాం జాదవ్



**సికె.న్యూస్. బజార్హత్నూర్:**బజార్‌హత్నూర్ మండల కేంద్రంలోని శబరి మాత ఆశ్రమాన్ని రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బాలరాం జాదవ్ దర్శించుకుని, శబరి మాత ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా బలరాం జాదవ్ మాట్లాడుతూ.. శబరి మాత జీవితం భక్తి, సహనం, నిష్కల్మషమైన ప్రేమకు ప్రతీక అని అన్నారు. శ్రీరాముడిపై ఆమె చూపిన అపారమైన భక్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక చింతనతో పాటు సేవాభావాన్ని అలవర్చుకోవాలని, యువత సన్మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. శబరి మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు

# బంగారం మైసమ్మ విగ్రహ ప్రతిష్ట పనులు పాల్గొన్న షాద్నగర్ ఎమ్మెల్యే

- మైసమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు కొత్తూరు గ్రామ ప్రజలందరిపై ఉండాలి
- కొత్తూరులో బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్
- హాజరైన కొత్తూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులూ

**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 11 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని మహిమ కలిగిన బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులు కొత్తూరు ప్రజలందరిపై ఉండాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇప్పల కట్ట వద్ద శ్రీశ్రీశ్రీ హరిబాలనంద దాసు గారి ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ,జంట నాగుల, పోతరాజు బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొత్తూరు బంగారు మైసమ్మ తల్లి అంటేనే మైమగల్లదని తప్పకుండా ఆ తల్లి దీవెనలతో అందరూ మంచిగా ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నందిగామ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్,ఇందూరి శ్రీనివాస్, కమ్మరి జనార్దన్ చారి,షాద్ నగర్ నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,బాలరాజు గౌడ్, చిలకమర్రి నరసింహ,పీర్ల గూడెం మహేష్ గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,పెద్ది రెడ్డి రాజశేఖర్ రెడ్డి,యువ నాయకుడు భరత్ గౌడ్, తుప్పర రమేష్,పాశం కృష్ణ,కమిటీ సభ్యులు మాసుల అంజయ్య ముదిరాజ్, మాసుల లక్ష్మయ్య ముదిరాజ్,ఇప్పల రమేష్,ఇప్పల గిరి ముదిరాజ్,నరసింహ ముదిరాజ్,ఇప్పల కుమార్ ముదిరాజ్, ఇప్పల ఆంజనేయులు,ఇప్పల సురేష్ ముదిరాజ్,ఇప్పల వెంకటేష్ ముదిరాజ్,లింగం ముదిరాజ్, వెంకట్, గంగారం,సురేష్,రాజు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల పక్షాన మీడియా.. సిద్దాపూర్ డంపింగ్ యార్డు పోరాటానికి సంపూర్ణ మద్దతు!

**"మీడియాపై అపోహలు వద్దు.. ప్రజల గొంతుకగా నిలుస్తాం"**

**డంపింగ్ యార్డు వ్యతిరేక ఉద్యమానికి 100 రోజులు.. రిలే నిరాహార దీక్షలకు జర్నలిస్టుల సంఘీభావం**

**ప్రభుత్వం వెంటనే స్పందించాలి.. ప్రజల ఆందోళనను గుర్తించాలి: సీనియర్ జర్నలిస్టు కేపీ**






**సి కే న్యూస్ షాద్ నగర్ :అక్టోబర్ 11:** ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా ఎప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని, డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాటంలో సిద్దాపూర్ గ్రామస్తులకు చివరి వరకు అండగా ఉంటామని షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్టు, ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేపీ స్పష్టం చేశారు. సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక ఉద్యమం 100వ రోజుకు చేరుకున్న సందర్భంగా గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు జర్నలిస్టుల బృందంతో కలిసి ఆయన సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా ఆందోళనకారులకు కండువాలు కప్పి, పూలమాలలతో మద్దతు ప్రకటించారు. ప్రజలు, మీడియా మధ్య అపోహలు సృష్టించే మాటలను నమ్మవద్దని, ఒకరిద్దరి వైఖరిని చూసి మొత్తం మీడియాను అపార్థం చేసుకోవద్దని కేపీ సూచించారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, పాలకులను ప్రశ్నించడం మీడియా బాధ్యత అని పేర్కొన్నారు.

ప్రజల గొంతుకగా మీడియా..

డంపింగ్ యార్డు సమస్యపై ఇప్పటికే పలు వార్తలు, కథనాలు ప్రచురించినట్లు కేపీ గుర్తుచేశారు. అయినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించకపోవడం బాధాకరమన్నారు. వంద రోజులుగా పట్టుదలతో పోరాడుతున్న సిద్దాపూర్, పరిసర గ్రామాల ప్రజల నిబద్ధత అభినందనీయమని కొనియాడారు. ప్రజల సమస్యలపై వార్తలు రాయకపోయినా, స్పందన సరిగా లేకపోయినా మీడియాను ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉందని స్పష్టం చేశారు.

జర్నలిస్టులు ప్రజలకు, పాలకులకు మధ్య వారధులుగా పనిచేస్తారని, వారి ప్రధాన బాధ్యత ప్రజల సమస్యలను సమాజం దృష్టికి తీసుకెళ్లడమేనని అన్నారు. ఈ పోరాటంలో మీడియాను భాగస్వాములను చేయడం సంతోషంగా ఉందని, అక్షర రూపంలో తమ సహకారాన్ని కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

ఉద్యమాన్ని మరింత విస్తృతం చేసి మండల, నియోజకవర్గ కేంద్రాల్లోనూ ప్రజల ఆవేదనను వినిపించాలని సూచించారు. సమస్యను మరింత జటిలం చేయకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎన్నికల సమయంలోనే కాకుండా ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు కూడా ముందుకొచ్చి భరోసా కల్పించాలని కోరారు.

మీడియా ముందుకొచ్చి మద్దతివ్వడం అభినందనీయం: ప్రొఫెసర్ సతీష్

డంపింగ్ యార్డు వ్యతిరేక ఉద్యమంలో మీడియా ప్రత్యక్షంగా పాల్గొని ప్రజలకు మద్దతు ప్రకటించడం అభినందనీయమని ప్రొఫెసర్ సతీష్ అన్నారు. సాధారణంగా ఉద్యమాలకు వార్తల రూపంలో కవరేజ్ ఇచ్చే మీడియా, ఇక్కడ ప్రజలతో కలిసి పోరాటంలో భాగస్వామి కావడం సంతోషకరమన్నారు. ప్రజా ఉద్యమాల్లో ఇలాంటి చొరవ అరుదుగా కనిపిస్తుందని పేర్కొన్నారు.

జర్నలిస్టులు తమ వృత్తిపరమైన విధులను స్వేచ్ఛగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఆందోళనలో పాల్గొన్న మీడియా ప్రతినిధులను అభినందించారు.

జర్నలిస్టుల సంఘీభావం

ఈ కార్యక్రమంలో కొత్తూరుకు చెందిన జర్నలిస్టులు భవాని వేణుగోపాల్, హరి జీవన్, మధు, శ్రీనివాస్ గౌడ్, విష్ణ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఫెడరేషన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, సాయినాథ్ రెడ్డి తదితరులు మద్దతు ప్రకటించారు. అలాగే రంగనాథ్, శరత్, సాయికుమార్ రెడ్డి, మధుసూదన్, జేఏసీ నేతలు పినపక ప్రభాకర్, రాంబల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు ప్రజల పోరాటానికి తమ వంతు సహకారం అందిస్తామని జర్నలిస్టులు స్పష్టం చేశారు.

# దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలి

- **శరన్నవరాత్రి, దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన కొత్తూరు మండలము గూడూరు గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా**



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 11 :** షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో దేవీ శరన్నవరాత్రి మరియు దసరా పర్వదినాలను పురస్కరించుకొని ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు కొత్తూరు మండలము గూడూరు గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తాఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగజ్జనని శ్రీ దుర్గామాత దివ్య ఆశీస్సులతో ప్రతి,కుటుంబంలో సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు,దుర్గాదేవికృపాక కటాక్షాలతో ప్రజలందరూ నిత్యం సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు.అమ్మవారి, దివ్య అనురాగంతో సమాజంలోశాంతి, సామరస్యం,సర్వతోముఖాభివృద్ధి కలగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలందరికీ ఈ నవరాత్రులు మహోజ్వలమైన శుభాలను అందించాలని కోరుకుంటూ, అందరికీ శుభప్రదమైన శరన్నవరాత్రి పర్వదిన శుభాకాంక్షల తెలియజేశారు.

# అక్టోబర్ 14 న "చలో హైదరాబాద్ -- ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ఆదివాసీల ఆత్మఘోష మహా ధర్నా "ను విజయవంతం చేయండి తుడుం దెబ్బ పిలుపు



**సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్:** ఈరోజు అదిలాబాద్ రూరల్ మండలంలోని చించుఘాట్, అంకోలి, న్యూ చించుగాట్, సిరికొండ, అంకాపూర్, చిన్న చించుగాట్ తదితర ఆదివాసి గ్రామాల్లో ఆదిలాబాద్ రూరల్ తుడుం దెబ్బ మండల కమిటీ చించు ఘాట్ రాయి సెంటర్ ఆధ్వర్యంలో పర్యటించి రాయి సెంటర్స్ గ్రామ పటేల్ స్థానిక ప్రజలతో యువ నాయకులతో కలిసి కరపత్రాలు విడుదల చేసిన తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ ఈ సందర్భంగా గోడం గణేష్ మాట్లాడుతూ

లిగత 50సం ల నుండి లంబాడాలు, రాజ్యాంగ విరుద్ధంగా చట్ట విరుద్ధంగా ఆదివాసి తెగల రిజర్వేషన్ ను అన్యాయంగా ఆక్రమంగా అనుభవిస్తూ వస్తున్నారు అందుకు మన పూర్వికుల ఆత్మ ఘోసిస్తుంది. కావున అక్టోబర్ 14 న హైదరాబాద్ ఇందిరా పార్క్ లో నిర్వహించనున్న లి"చలో హైదరాబాద్ -- ఆదివాసీల ఆత్మఘోష మహా ధర్నా"లిను విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తరుపున విజ్ఞప్తి చేస్తున్నాం

లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం వెంటనే కమిషన్ ఏర్పాటు చేయాలి.

1/70 చట్టం సవరించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన గిరిజనేతరులపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని ఆదివాసీల పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ వేయాలి

జీవో నంబర్ 3 స్థానంలో కొత్త జీవో తీసుకోవచ్చి ఆదివాసీ ఉద్యోగాలను తిరిగి భర్తీ చేసేందుకు ఆదివాసీ ఎమ్మెల్యేలతో ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ తీర్మానం చేయాలి.

రిజర్వ్ ఫారెస్టులో ఆదివాసీలు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలి. టైగర్ జోన్, బఫర్ ఏరియా, కోర్ ఏరియా పేరుతో ఆదివాసీలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను ఫారెస్ట్ అధికారులు కట్టుకోకుండా అడ్డుకోవడం మానుకోవాలి కావున తదితర సమస్యల పరిష్కారం కోసం ఈనెల 14న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ లో

ఆదివాసీల ఆత్మఘోష మహాధర్నకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తొమ్మిది తెగల ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు బుద్ధి జీవులు కార్మిక కర్షక యువజన మహిళ ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి ఆదివాసీల ఆత్మఘోష మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతున్నాం

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు

గోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు అర్కా శేషరావు రాష్ట్ర కార్యదర్శి ఆత్రం పరశురాం చించుఘాట్ సార్మేడి, మెస్రం అనసూయ షేకు సర్పంచ్ చించుగాట్ మరుసుకోల లక్ష్మి బాయి అంకాపూర్ సర్పంచ్, కుమ్ర రాజు పటేల్ జిల్లా ఉపాధ్యక్షులు మెస్రం తులసిరం ఆదివాసి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కుమ్ర సాయికుమార్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మెస్రం కేశవ్ మండల అధ్యక్షులు ఉయిక దినేష్ ఆయా గ్రామాల పటేల్స్ దేవరి మహాజన్స్ ఆదివాసీ యువకులు ప్రజలు పాల్గొన్నారు

# నెరడిగొండ విశ్రాంత ఉపాధ్యాయుల భవనాన్ని ప్రారంభించిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు



**సికె.న్యూస్. నేరేడుగొండ** నెరడిగొండ మండల విశ్రాంత ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన భవన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారికి శాలువతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. విశ్రాంత ఉపాధ్యాయులు వీలైన సమయంలో పిల్లలకు అవగాహన కల్పించాలని, విద్యార్థుల మెరుగు కొరకు సూచనలు చేస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులతో పాటు ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు

# శ్రీ దుర్గమ్మ నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు



స్వగ్రామమైన కోయగూడెం గ్రామంలో శ్రీ దుర్గమ్మ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ కోరం కనకయ్య కుటుంబ సమేతంగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంల్లో వారితోపాటు కోయగూడెం సర్పంచ్ కోరం సుభాష్ చంద్ర బోస్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మల్లాపూర్‌లో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సీ కే న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 11 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం మల్లాపూర్ గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఉత్సవాల్లో పాల్గొన్న గ్రామ పెద్దలు మాల ధరించిన స్వాములు మల్లాపూర్ గ్రామ సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి అమ్మవారికి మొదటి రోజు పూజ చేసి నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని పంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకుంటున్నామన్నారు. 9 రోజుల పాటు అమ్మవారిని 9 అవతారాలలో పూజిస్తామని తెలిపారు.ఈ దుర్గామాత ఉత్సవాలలో గ్రామ మహిళలు ప్రత్యేకంగా పూజలు చేసి అమ్మవారిని కొలుస్తారని, కనుక ప్రతి ఒక్కరు అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు గ్రామస్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

**అక్టోబర్ (11) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.** వలసలను నివారించి ఎన్నికల హామీలను అమలు చేయాలి

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి నారాయణఖేడ్: నారాయణఖేడ్ నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అనేక గ్రామాలు, తండాల్లో ప్రజలు ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు, వ్యవసాయ కూలీలు, నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉపాధి లభించకపోవడంతో కుటుంబాలను వదిలి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు.

నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల అభివృద్ధిపై పాలకులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే యువతకు ఉద్యోగాలు లభించడంతో పాటు, రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులకు కూడా ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పాలకులు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలు, తండాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడంతో పాటు,



విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, ఉపాధి వంటి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా స్థానికంగానే జీవనోపాధి పొందేలా ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి, నియోజకవర్గ అభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మణ్ సోహెల్ రహీం తదితరులు పాల్గొన్నారు

# కొత్తూర్ బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**హాజరై ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**

**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 11 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇప్పల కట్ట వద్ద శ్రీశ్రీశ్రీ హరిబాలనంద దాసు గారి ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ,జంట నాగుల, పోతరాజు బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ డోలి రవీందర్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి బ్యాగరి యాదయ్య,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగ గళ్ళ శివకుమార్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రోల లక్ష్మయ్య, జోగు బాలరాజ్,కుమ్మరి వెంకటేష్,బండి కృష్ణ,తుప్పర రవీందర్,రవి నాయక్,ఎస్ సుధాకర్,కుమార్,కమిటీ సభ్యులు మాసుల అంజయ్య ముదిరాజ్,మాసుల లక్ష్మయ్య ముదిరాజ్,ఇప్పల రమేష్,ఇప్పల గిరి ముదిరాజ్,నరసింహ ముదిరాజ్,ఇప్పల కుమార్ ముదిరాజ్,ఇప్పల ఆంజనేయులు,ఇప్పల సురేష్ ముదిరాజ్,ఇప్పల వెంకటేష్ ముదిరాజ్,లింగం ముదిరాజ్, వెంకట్,సురేష్,రాజు,తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన బాలిక మృతిపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి వైద్యులను స్థానిక ఎస్సైను తక్షణమే సస్పెండ్ చేయాలి

- అడ్వకేట్ నగేష్ రాథోడ్ మండల నిరుద్యోగ జేపీసీ నాయకులు ధరావత్ నరసింహా నాయక్ డిమాండ్



**హుజూర్నగర్ సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** హుజూర్నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండల పరిధిలో ఉన్న నక్కగూడెం తండాలో జరిగిన గిరిజన బాలిక మల్లేశ్వరి మృతిపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే వైద్యులను స్థానిక ఎస్సై ను సస్పెండ్ చేయాలని అడ్వకేట్ నగేష్ రాథోడ్ నిరుద్యోగ జేపీసీ నాయకులు ధరావత్ నరసింహా నాయక్ డిమాండ్ చేశారు ఈ ప్రాంతంలో పేద గిరిజన లంబాడి వర్గాలపై జరుగుతున్న అన్యాయాలపై కేంద్ర రాష్ట్ర గిరిజన కమిషన్లు స్పందించాలి.. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్త

చింతలపాలెం మండలంలోని ఎర్రకుంట తండా తదితర తండాల గ్రామ లంబాడి ప్రజలతో లంబాడ హక్కుల పోరాట సమితి మరియు సేవాలాల్ సేన గిరిజన సంఘాల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది

హుజూర్నగర్ గిరిజన సంఘాల జేపీసీ నాయకులు ధరావత్ నరసింహా నాయక్ మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో హుజూర్ నగర్ ప్రాంతంలో పేద లంబాడి కుటుంబీకులకు తీరని అన్యాయం జరిగిందని అత్యంత సామాజికంగా వెనుకబడిన పేద లంబాడి కుటుంబీకులు చనిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గాని కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు పాలకులకు పట్టనట్లు ఉన్నదని అతను తీవ్రంగా ఆరోపించారు

జరుగుతున్న అన్యాయాలపై.. కేంద్ర రాష్ట్ర ఎస్ టి కమిషన్లో స్పందించాలని లేనిచో గిరిజన జెఏసి ఆధ్వర్యంలో జరుగుతున్న అన్యాయాలపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని అతను ప్రభుత్వాన్ని హెచ్చరించినారు ఈ సమావేశంలో అన్ని కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు జరపాలి,

- కాక్రోచ్ జనతా పార్టీ నాయకులపై దాడిని ఖండిస్తున
- బహుజన్ సమాజ్ పార్టీ చేగుంట మండల అధ్యక్షుడు టప్ప భానుచందర్ డిమాండ్.




**అక్టోబర్ 11 సీ కే న్యూస్ చేగుంట** :భారతదేశంలో బ్యాలేటు పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని చేగుంట మండల అధ్యక్షులు టప్ప భానుచందర్ డిమాండ్ చేశారు. దేశంలో ఎన్నికల వ్యవస్థను అగౌరవపరిచి భారతీయ జనతా పార్టీ రాజ్యాంగానికి తూర్పు వస్తుందని కాంగ్రెస్ బిజెపి ముక్త్ భారత్ అనాలని అన్నారు. ఈవీఎంలు ట్యాంపరింగ్ చేయవచ్చు అని చెప్పి ప్రపంచ దేశాలు ఈవీఎంలను నిషేధించాయని భారత దేశంలో ఎన్నికల వ్యవస్థను నరేంద్ర మోడీ సర్కార్ బలహీనపరిచిందని రాజ్యాంగబద్ధ సంస్థలను దేశంలో బిజెపి ప్రభుత్వం పావులుగా వాడుకుంటుందని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని సర్ విధానంతో అర్హులైన వ్యక్తుల ఓట్లను తొలగిస్తున్నారని దళితుల ఓట్లను తీసివేసేందుకు బిజెపి సర్కార్ కుట్ర పన్నిందని రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును, రాజ్యాంగాన్ని కాపాడాలి అని అంటే బిజెపి సర్కార్ ను గద్దె దించాలని అన్నారు. కాక్రో జనతా పార్టీ కార్యకర్తల పై దాడిని ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పాలనలో ఎమర్జెన్సీ విధించినట్లుగా బిజెపి సర్కార్ అంతకుమించి ఎమర్జెన్సీ ఢిల్లీలో విధించిందని ఈ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రజాస్వామ్యంలో నిరసనలకు తావు ఉంటుందని పేర్కొన్నారు

పశ్చిమ బెంగాల్, బీహార్ తదితర రాష్ట్రాల్లో చేసిన ఓట్ చోరి కుట్రలను తెలంగాణలో అమలు చేసేందుకు యత్నిస్తోందిఅని గంప గుత్తాగా ఓ వర్గం ఓట్లను తొలగించేందుకు ఫాం–7ను ఆయుధంగా వాడుకుంటోందిఅని రాష్ట్రంలోని చాలా నియోజకవర్గాల్లో ఆ పార్టీకి చెందిన బీఎల్ఏలు ఇప్పటికే వాటిని దాఖలు చేసినట్టు తెలుస్తోంది. స్థానిక ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ), అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏఈఆర్ఓ)లు తమకు అనుకూలంగా ఉన్న వారైతే గుట్టు చప్పుడు కాకుండా అని పని కానిస్తున్నారని విమర్శించారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకుడు

- బిఆర్ ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ సందీప్ నాయక్



**కోదాడ సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు:** కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన దొంతి రెడ్డి రామకృష్ణారెడ్డి ని మండల బి ఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక శాలువాతో సన్మానించారు గతంలో మునగాల సిఐగా పనిచేసిన రామకృష్ణారెడ్డి కోదాడ రూరల్ కి బదిలీపై వచ్చారని గిరిజన దంపతుల మృతి చెందిన హంతకులను పట్టుకొని రిమాండ్ చేశారని విధి నిర్వహణలో బడుగు బలహీన వర్గాలకు అందరికీ అందుబాటులో ఉండి తమదైన శైలిలో విధులు నిర్వహిస్తున్నారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గాయకుడు నరసింహా గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ వీడి బిఆర్ఎస్లో పార్టీలో భారీ చేరికలు

- పెంజర్ల గ్రామం నుండి కాంగ్రెస్,బీజేపీకి ఝలక్
- మాజీ సర్పంచ్ వనం బాలరాజ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున గులాబీ పార్టీలో చేరుతున్న నాయకులు
- గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి
- మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్,వన్నం రవిలతో పాటు 54 మంది చేరిక



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 11 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామం నుండి కాంగ్రెస్,బీజేపీ విధానాలు నచ్చక ఆ పార్టీ శ్రేణులు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ వనం బాలరాజ్ ఆధ్వర్యంలో కొత్తూరు మండలం పెంజర్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్ మరియు వనం రవితో పాటు మరి కొంతమందికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పార్టీకి కార్యకర్తల బలమని, మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్ పార్టీలోకి రావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్ మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి పనులకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు ఆయన ప్రకటించారు.పార్టీలో చేరినవారు పాముల రమేష్, వన్నం రవి, పాముల శేఖర్, పాముల మధవులు, పాముల మహేష్, పాముల కృష్ణ, పాముల మురళి, పాముల కృష్ణ, పాముల శివ, కందినవనం నవీన్ కుమార్, కందివనం సత్తయ్య,ా చంద్రయ్య,ా శ్రీధర్, ా సత్యనారాయణ, పాముల శ్రవణ్, పాముల రాజు, పాముల శివ, పాముల గోపాల్, పాముల భాస్కర్, పాముల వీరేష్, మోకర్ల శివ, మోకర్ల బాలరాజు, మోకర్ల రాకేష్, రాయికల్ శంకర్, పాముల రవి, కందివనం శివశంకర్, కందివనం నందు, వన్నం రవి, వన్నం బాలరాజ్, వన్నం వీరేందర్, వన్నం మహేష్, వన్నం విష్ణు, వన్నం మహేందర్, వన్నం నాగార్జున, వన్నం శ్రీధర్, దేవరి వినయ్, దేవరి అజయ్, వి మహేష్, కోట నవీన్, కోట ప్రవీణ్, కోట శ్రీకాంత్, కోట నవీన్, కోట చింటూ, గడ్డమీది మల్లేష్, వన్నం శ్రీను, వన్నం కుమార్, అశోక్, బ్యాగర్ జశ్వంత్, తెలుగు పవన్, కావాలి సందీప్, పలుగుట్ట అక్షిత, విజయ్ కుమార్, కావాలి నారాయణ,మరియు ఎండీ పాషా తదితరులకు పార్టీ కండువా కప్పి పార్టీ లో ఆహ్వానించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో

వన్నం బాలరాజ్,వన్నం బీరయ్య, శివచారి,బ్యాగరి రాజు, కుమ్మరి పోచయ్య,పలుగుట్ట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామినేని అప్పారావును పరామర్శించిన చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** పాతర్లపాడు గ్రామానికి చెందిన మాజీ శివాలయ కమిటీ చైర్మన్, సీనియర్ నాయకులు సామినేని అప్పారావు బైపాస్ సర్జరీ చేయించుకున్న నేపథ్యంలో, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి బాస్కర్, పాతర్లపాడు మాజీ సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య, కాంగ్రెస్ నాయకులు బండి తిరుపయ్య ,తుమ్మలపల్లి శ్రీను తదితరులు అప్పారావు ని కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు ఆయన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వైద్యుల సూచనలు పాటించాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సామినేని అప్పారావు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## చింతకానిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



- పాల్గొన్న సర్పంచ్ కిలారు మనోహర్ బాబు
- బతుకమ్మ బహుమతులు గెలుచుకున్న మహిళలు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని గ్రామ రామాలయం సెంటర్ దగ్గరలో ఉన్న కనకదుర్గమ్మ విగ్రహం వద్ద అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు మొదటి రోజు నిర్వహించడం జరిగింది. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

మహిళల కు బహుమతులు

ఈ యొక్క బతుకమ్మ ఆటలు ఆడిన ప్రతి ఒక్కరికి టోకెన్లు ఇచ్చి లాటరీ తీసి ఐదుగురిని ఎంపిక చేసి వారికి చీరలు బహుమతిగా ఇవ్వడం జరిగింది.

ప్రకృతితో అనుబంధం : ప్రకృతి ని పూలను దైవంగా భావించి పూజించి అరుదైన పండుగ బతుకమ్మ పండుగ అడవులలో లభించే రకరకాల పూలతో అత్యంత భక్తితో మహిళలు బతుకమ్మ పండుగ జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దంపతులు కోలా ఉమారాణి, నాగేశ్వరావు, విగ్రహ దాత బండి రమణ,వార్డు మెంబెర్స్ కిలారు బాబురావు, షేక్ రహీమ్ తుల్లా, పొనుగోటి బాబు, గంధసిరి లలిత, నాయకులు వెన్నెబోయిన రాజు, బండి ప్రసాద్,షేక్ జానీమియా, మేకనబోయిన రాంబాబు,నారపోగు రామకృష్ణ, కడవకంటి మోహన్ రావు, చింతల సైదులు, పోతురాజు గోపాల్ రావు, షేక్ షంషుద్దీన్, బండి వెంకటేశ్వర్లు, కోలుకుల వెంకటేశ్వర్లు, గంధసిరి శ్రీను,గడ్డం వెంకటేశ్వర్లు, బచ్చు బాబు, జిక్కి వీరబాబు, కనగాని బుచ్చయ్య,పొనుగోటి ప్రసాద్,పొనుగోటి చిన్న రత్నాకర్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## పొలంపల్లి డేకోర్ పేపర్ మిల్లు బూడిదతో పశువులకు తీవ్ర అస్వస్థత,రైతన్న ఆవేదన

**అక్టోబర్ 11 సీ కే న్యూస్ చేగుంట** :తెలంగాణలోని మెదక్ జిల్లా చేగుంట మండలంలోని పొలంపల్లి ప్రాంతంలో ఉన్న డేకోర్ పేపర్ మిల్లు నుంచి వెలువడుతున్న బూడిద, ధూళి సమీపంలోని గడ్డి భూములపై పడుతోంది. ఈ బూడిద పేరుకుపోయిన గడ్డిని మేయడం వల్ల పశువులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నాయని స్థానిక పొలంపల్లి పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం సరైన కాలుష్య నివారణ పై చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తుతోందని వారు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పరిశ్రమ కాలుష్యాన్ని అరికట్టాలని, పశువుల ప్రాణాలను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు,




### గ్రామ సర్పంచ్, మండల బీఆర్ఎస్ నాయకత్వంలో... పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుపై బీఆర్ఎస్ ఫోకస్.. ఇంటింటికీ వెళ్లి ప్రచారం!



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** రాబోయే పట్టభద్రుల (గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో ఓటర్ల నమోదు ప్రక్రియ జోరందుకుంది. అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా మార్చే లక్ష్యంతో తిరుమలాపురం గ్రామంలో లిలిగ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మరియు చింతకాని మండల బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంలో.. ఆదివారం ఇంటింటికీ విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారితో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యాన్ని వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు. కేవలం చెప్పడమే కాకుండా, అర్హులైన పట్టభద్రుల వివరాలను సేకరించి వారి వద్ద నుంచి విద్యా అర్హత ధ్రువీకరణ పత్రాలను (డిగ్రీ సర్టిఫికెట్లను) నేరుగా స్వీకరించారు. ఆ దరఖాస్తులను వెంటనే ఆన్లైన్లో నమోదు చేసేలా పక్కా ఏర్పాట్లు చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు మనకున్న అతిపెద్ద శక్తి అని, అర్హులైన ప్రతి పట్టభద్రుడూ బాధ్యతగా ఓటు నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుమలాపురం బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గోగుల నరసింహారావు, బీఎల్వో మరీదు మధు, బండి సైదులు, చిన్నమండవ గ్రామానికి చెందిన చింతకాని మండల నాయకుడు పర్సగాని ఏడుకొండలు, పాతర్లపాడు గ్రామ నాయకుడు అయితం ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిలో ఘనంగా 'సెంటిని డా. శ్రీమన్నారాయణ హాస్పిటల్' ప్రారంభోత్సవం

- హాజరైన మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాతా రామనాథం దంపతులు



**మధిర అక్టోబర్ 11(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర పేదలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలని విజ్ఞప్తి చేసిన చైర్ పర్సన్

మధిర : విజయవాడ తాడేపల్లి వారధి సమీపంలోని సర్వీస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక 'సెంటిని డా. శ్రీమన్నారాయణ హాస్పిటల్' ప్రారంభోత్సవ వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాతా రామనాథం దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను,అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య పరికరాలను వారు పరిశీలించారు.అనంతరం డాక్టర్ శ్రీమన్నారాయణకు తమ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సుజాతా రామనాథం మాట్లాడుతూ,విజయవాడ, తాడేపల్లి ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఈ ఆసుపత్రి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ప్రజల ఆరోగ్యం పట్ల అంకితభావంతో పనిచేస్తున్న డాక్టర్ శ్రీమన్నారాయణ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.తెలుగు రాష్ట్రాల నుంచి వైద్యం కోసం వచ్చే పేద ప్రజలపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా, వీలైనంత తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. అనంతరం డాక్టర్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ,పేదలకు సైతం తక్కువ ఖర్చుతో అత్యుత్తమ వైద్యం అందించడమే తమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో 24 గంటలూ సేవలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.కె.రామారావు,దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ, ఈనాడు సీనియర్ విలేకర్ యడ్లపల్లి శ్రీనివాసరావు, వెలగపూడి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- బాల త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన వాసవి మాత
- భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు.. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**మధిర అక్టోబర్ 11(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగాప్రారంభమయ్యాయి.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ శ్రీనివాసులు శేషాచార్యులు ఆధ్వర్యంలో వాసవి మాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, కుంకుమార్చనలు వైభవంగా నిర్వహించారు.అనంతరం వాసవి మాత జెండాని ఆవిష్కరించారు. కమిటీ సభ్యులు. భక్తులకుతీర్థప్రసాదాలుఅందజేశారు.అమ్మవారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజల్లోపాల్గొన్నారు.ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,ఆర్యవైశ్య ప్రముఖులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు




**మధిర అక్టోబర్ 11(సికె న్యూస్)ప్రతినిధి.** గుంటూరు జిల్లా తాడేపల్లి లో ఘనంగా సెంటిని డాక్టర్ శ్రీమన్నారాయణ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు విజయవాడ తాడేపల్లి సెంటిని హాస్పిటల్ ముఖ్య అతిథుల్ని ఆహ్వానించిన డాక్టర్ శ్రీమన్నారాయణ ఏకే రామారావు ఆస్పటల్ హాజరైన తెలంగాణ రాష్ట్ర ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు మాజీ మార్కెట్ యాడ్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, చిలుకూరు సర్పంచ్ సునీల్,డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నారుల భద్రతకు షీ టీం నిరంతర కృషి



- నెలవారీ నివేదికలో 136 ఫిర్యాదులపై స్పందన
- 117 ఈ-పెట్టి కేసులు, 5 ఎఫ్ఐఆర్‌ల నమోదు
- 2 బాల్యవివాహాలను అడ్డుకుని, 48 అవగాహన కార్యక్రమాల నిర్వహణ
- 163 హాట్‌స్పాట్లలో ఆకస్మిక తనిఖీలు.. 49 గ్రామాల్లో పర్యటనలు
- ఉత్తమ ప్రతిభ కనబరిచిన షీ టీం సిబ్బందికి నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలు
- మహిళలు, చిన్నారులు ఎలాంటి వేధింపులకు గురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్**
ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మహిళలు, చిన్నారులు, విద్యార్థినుల భద్రతకు షీ టీం, పోలీస్ అక్క బృందాలు నిరంతరం కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, వేధింపులకు గురయ్యే బాధితులకు అండగా నిలవాలని, ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.

శనివారం పోలీసు ముఖ్య కార్యాలయంలో షీ టీం మరియు పోలీస్ అక్క బృందం చే నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. షీ టీం నెలవారీ నివేదిక ప్రకారం మొత్తం 136 ఫిర్యాదులు అందగా, వాటిపై స్పందించి 117 ఈ-పెట్టి కేసులు, 5 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. వేధింపులకు పాల్పడే వ్యక్తులను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, బాధితులకు తగిన సహాయ సహకారాలు అందించారు.మహిళలు, విద్యార్థినులు ఎక్కువగా సంచరించే ప్రాంతాలు, పాఠశాలలు, కళాశాలలు, షాపింగ్ మాల్స్, హోటళ్లు, విద్యాసంస్థలు తదితర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలోని వివిధ హాట్‌స్పాట్లలో 163 ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నెలరోజుల వ్యవధిలో 49 గ్రామాలను సందర్శించి మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన కల్పించారు.బాల్యవివాహాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతూ, నెలలో రెండు బాల్యవివాహాలను అడ్డుకోవడంలో షీ టీం బృందాలు కీలక పాత్ర పోషించాయి. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరిస్తూ, ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే స్పందించాలని ఎస్పీ సూచించారు.

మహిళలు, చిన్నారులు పాఠశాలల్లో, కళాశాలల్లో, పని ప్రదేశాల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఎలాంటి వేధింపులకు గురైనా, ఈవ్ టీజింగ్ లేదా బ్యాడ్ టచ్ వంటి ఘటనలు ఎదురైనా భయపడకుండా పోలీస్ అక్క లేదా షీ టీం బృందాలను సంప్రదించాలని తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతకు భంగం కలిగించే వ్యక్తులపై ఎలాంటి ఉపేక్ష లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లా వ్యాప్తంగా మహిళల భద్రత, బాల్యవివాహాల నివారణ, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై 48 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినులు, మహిళలు తమ వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని, ఫొటోలు, వీడియోల దుర్వినియోగం లేదా ఆన్‌లైన్ వేధింపులు ఎదురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన షీ టీం, పోలీస్ అక్క సిబ్బందిని ఎస్పీ అభినందించి, నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలు అందజేసి ప్రోత్సహించారు. మహిళలు, చిన్నారుల రక్షణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు.

మహిళలు, చిన్నారుల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఎలాంటి వేధింపులు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనా షీ టీం నంబర్ 8712659953 లేదా డయల్ 100/112కు సంప్రదించాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతూ, బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యులు ఏఎస్ఐ సుశీల, హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ, పోలీస్ అక్క సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువత అభివృద్ధికి చదువే బలమైన ఆయుధం

- బాలికల విద్యకు తల్లిదండ్రులు ప్రాధాన్యమివ్వాలి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్** ఆదివాసీ గ్రామాల సమగ్ర అభివృద్ధికి విద్య ఎంతో కీలకమని, గిరిజన యువత జీవితాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి చదువే బలమైన ఆయుధమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బాలబాలికలు విద్యపై ప్రత్యేక దృష్టి సారించి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఆదివారం సిరికొండ మండలం కోసుపటేల్ గూడ గ్రామంలో ఇంద్రవెల్లి అమరవీరుడు పెందూర్ మచ్చు కుటుంబ సభ్యులైన దుర్గాబాయి--ఆనంద్ రావు దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం గ్రామంలో కల్వర్టు, ఇతర మరమ్మత్తుల పనులకు భూమిపూజ చేశారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాల భవనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కోసుపటేల్ గూడలో గతంలో ఎల్-3గా ఉన్న లబ్ధిదారుల జాబితాను ఎల్-1కు మార్పు చేయించి ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలు, వీవోలు, అంగన్‌వాడీ కేంద్రాలకు మంజూరైన నూతన భవనాల నిర్మాణాలతో పాటు పెండింగ్ పనులను వేగవంతం చేయాలన్నారు.

అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు నాణ్యమైన విద్య అందించాలని కలెక్టర్ సూచించారు. తల్లిదండ్రులు బాలికలకు సంపూర్ణ మద్దతునిస్తే ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉన్నత ఉద్యోగాలు సాధించగలరని పేర్కొన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, గురుకులాల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. బాలికలను చిన్న వయసులోనే చదువుకు దూరం చేయడం, బాల్యవివాహాలు చేయడం సరికాదని, వారి భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు. దసరా సెలవుల అనంతరం విద్యార్థులు తప్పనిసరిగా పాఠశాలలు, గురుకులాలకు హాజరు కావాలని, సెలవు రోజుల్లో సమయాన్ని వృథా చేయకుండా హోంవర్క్, ప్రాజెక్టులను పూర్తి చేసుకుంటూ క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించినప్పుడే కుటుంబాలు, గ్రామాలు, సమాజం అభివృద్ధి చెందుతాయని అన్నారు.

భూగర్భ జలమట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో బోర్ల తవ్వకాలపై ఆధారపడకుండా మిషన్ భగీరథ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా బోర్ల వద్ద రీచార్జ్ నిర్మాణాలు, ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్లు, పెర్కొలేషన్ ట్యాంకులు ఏర్పాటు చేసి వర్షపు నీటిని సంరక్షించుకోవాలని వివరించారు. నీటి వనరులను కాపాడుకోవడం ద్వారా భవిష్యత్తులో నీటి కొరతను తగ్గించవచ్చని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ శివరామ్, తహశీల్దార్ అరవింద్ కుమార్, ఎంపీడీవో రఘువీర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ డీఈ రమేష్, సర్పంచ్ గణపతి, నాయకులు ఆడే గజేందర్, స్థానిక సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రిప్టో కరెన్సీ పేరుతో భారీ మోసం.. ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్

- ఐటీసీ గ్లోబల్ పేరుతో నకిలీ వెబ్‌సైట్.. రెండేళ్లలో పెట్టుబడులు రెట్టింపు అవుతాయని మోసం
- పోంజీ స్కీమ్, మల్టీ లెవల్ మార్కెటింగ్ ద్వారా వందలాది మందికి టోకరా
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 500 మంది బాధితులు.. కోట్లలో మోసం జరిగినట్లు అనుమానం
- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ బాధితులు
- మొత్తం 10 కోట్లకు పైగా మోసం చేసిన నిందితులు.
- ఆదిలాబాద్ వన్ టౌన్ పరిధిలో 3 నుంచి సుమారు రూ.21 లక్షలు వసూలు
- జూమ్ మీటింగ్‌లు, హోటళ్లలో సమావేశాలతో ప్రజలకు వల
- ఆరుగురిపై కేసు నమోదు.. ఇద్దరి అరెస్ట్, ఆస్తులు, సెల్‌ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్**
క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని, రెండేళ్లలో పెట్టుబడులు రెట్టింపు అవుతాయని నమ్మించి ప్రజలను మోసం చేసిన ఐటీసీ గ్లోబల్ సంస్థకు చెందిన ఇద్దరు నిందితులను ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈ ముఠా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వందలాది మందిని మోసం చేసి కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు అనుమానిస్తున్నామని పేర్కొన్నారు.ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు.

**కేసు వివరాలు:**
తలమడుగు మండలం రుయ్యాడి గ్రామానికి చెందిన ఫిర్యాదుదారు జువ్వక నర్సింలును ఐటీసీ గ్లోబల్ సంస్థ ప్రతినిధులు సంప్రదించి, పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని, పెట్టుబడి రెట్టింపు అవుతుందని, ఆ404 రాబడులు కూడా పొందవచ్చని నమ్మించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.
వారి మాటలు నమ్మిన నర్సింలు 2023లో ×ఎజ 58708 ఐడీ ద్వారా రూ.7,50,000 పెట్టుబడిగా పెట్టారు. అయితే పలుమార్లు డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరినా నిందితులు చెల్లించకపోవడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. దీంతో ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 17/2026, సెక్షన్లు 420, 409 ఐపీసీ, ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (బ్యానింగ్) చట్టంలోని సెక్షన్లు 3, 4 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**మోసం చేసిన విధానం:**
నిందితులు ఖిఅశ్రీబఎ.శీతీన్ర పేరుతో వెబ్‌సైట్‌ను రూపొందించి, ఐటీసీ క్రిప్టో కరెన్సీ పేరుతో పెట్టుబడుల పథకాన్ని నిర్వహించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. రూ.1,000 నుంచి రూ.3 లక్షల వరకు వివిధ ప్యాకేజీలను ప్రవేశపెట్టి, పెట్టుబడి పెట్టిన మొత్తం రెండేళ్లలో రెట్టింపు అవుతుందని ప్రజలను నమ్మించారు.ఈ పథకంలో నాన్ వర్కింగ్ ప్లాన్, వర్కింగ్ ప్లాన్ పేరుతో రెండు విధానాలను ప్రవేశపెట్టారు. నాన్ వర్కింగ్ ప్లాన్‌లో రెండేళ్లకు పెట్టుబడి రెట్టింపు అవుతుందని, వర్కింగ్ ప్లాన్‌లో కొత్త సభ్యులను చేర్పితే వారి పెట్టుబడులపై 25 శాతం వరకు కమీషన్ లభిస్తుందని ఆశ చూపినట్లు గుర్తించారు.ఎక్కువ లాభాలు వస్తాయనే ఆశతో మరింత మందిని సభ్యులుగా చేర్చుకునేలా ప్రోత్సహించి, వారి నుంచి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రజల్లో నమ్మకం కలిగించేందుకు వివిధ ప్రాంతాల్లోని హోటళ్లు, లాడ్జీలలో సమావేశాలు నిర్వహించడంతో పాటు జూమ్ మీటింగ్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా పథకం గురించి వివరించారు. డైరీలు, క్యాలెండర్లు పంపిణీ చేస్తూ తమ సంస్థపై నమ్మకం కలిగించే ప్రయత్నం చేశారు.పెట్టుబడులు పెట్టాలనుకునే వారితో వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేయించి, ఆన్‌లైన్ ఎక్స్ఛేంజ్‌లు లేదా గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపు మార్గాల ద్వారా డబ్బులు పంపించాలని సూచించారు. డబ్బులు చెల్లించిన వారికి వారి ఐడీలలో ఐటీసీ క్రిప్టో కరెన్సీ జమ చేసినట్లు చూపించేవారు.

**కొత్త క్రిప్టో ప్లాట్‌ఫామ్‌లపై విచారణ:**
ప్రస్తుతం ఖా-ణశ, ణఇఖు పేర్లతో ఉన్న క్రిప్టో కరెన్సీ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నారనే సమాచారాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ ప్లాట్‌ఫామ్‌ల కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, నిందితులతో ఉన్న సంబంధాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

**ఆదిలాబాద్‌లో ఐదుగురికి రూ.21 లక్షల నష్టం:**
2023లో నిందితులు తమ ఏజెంట్ల ద్వారా ఆదిలాబాద్‌కు వచ్చి ద్వారక హోటల్‌లో సమావేశాలు నిర్వహించి, ఐటీసీ క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని ప్రజలను నమ్మించినట్లు విచారణలో వెల్లడైంది.

**ఈ కేసులో ఫిర్యాదుల ప్రకారం బాధితులు పెట్టుబడిగా చెల్లించిన వివరాలు:**
- జువ్వక నర్సింలు -- రూ.7.50 లక్షలు
- చిక్కి గంగాధర్ -- రూ.7.50 లక్షలు
- అడ్డీ కాంతారెడ్డి -- రూ.6.21 లక్షలు

ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం ఐదుగురు బాధితులు సుమారు రూ.30 లక్షలు నష్టపోయినట్లు గుర్తించారు.ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసిన అనంతరం వెబ్‌సైట్‌ను మూసివేసి, పెట్టుబడులు తిరిగి చెల్లించకుండా నిందితులు కాలయాపన చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. బాధితులు డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరినప్పటికీ, మరికొన్ని రోజుల్లో చెల్లిస్తామని చెబుతూ తప్పించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**నిందితుల వివరాలు:**



1. పొలమారశెట్టి రత్నరాజు (47), తండ్రి ప్రకాష్ రావు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -- ఐటీసీ గ్లోబల్ వ్యవస్థాపకుడు. (అరెస్ట్)
2. దొండపాటి లక్ష్మణరావు ఏ లాజరస్ (46), తండ్రి సోమరాజు, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ -- ఐటీసీ గ్లోబల్ సహ వ్యవస్థాపకుడు. (అరెస్ట్)
3. గోపికృష్ణ -- సంస్థ ప్రతినిధి.
4. అజీమ్ ఖాన్ -- సంస్థ ప్రతినిధి.
5. గాజుల ప్రమోద్ కుమార్ -- ఏజెంట్, వరంగల్.
6. వేమునూరి సుధీర్ -- ఏజెంట్, వరంగల్.

**ఆస్తులు, సెల్‌ఫోన్లు స్వాధీనం:**
ఈ కేసులో ఆరుగురిపై కేసు నమోదు చేయగా, ప్రధాన నిందితుల్లో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. దర్యాప్తులో భాగంగా నిందితులకు సంబంధించిన జహీరాబాద్ మరియు రాజమండ్రి కి సంబంధించిన ఆస్తులు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు, ఆర్థిక లావాదేవీలను పరిశీలిస్తూ మిగిలిన నిందితుల పాత్ర, ఇతర బాధితుల వివరాలు, మోసానికి గురైన మొత్తం నగదు వివరాలను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**ప్రజలకు ఎస్పీ సూచనలు:**
క్రిప్టో కరెన్సీ పేరుతో తక్కువ సమయంలో పెట్టుబడులు రెట్టింపు చేస్తామని, అధిక లాభాలు ఇస్తామని చెప్పే వ్యక్తులు, సంస్థల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు.
ఆన్‌లైన్ ప్రచారాలు, జూమ్ మీటింగ్‌లు, ఏజెంట్ల మాటలు నమ్మి కష్టార్జిత డబ్బులను పెట్టుబడిగా పెట్టవద్దని తెలిపారు. ఏదైనా పెట్టుబడి పథకంలో చేరే ముందు ఆ సంస్థ విశ్వసనీయత, చట్టబద్ధతను పూర్తిగా పరిశీలించాలని సూచించారు.
ఇలాంటి మోసాలకు గురైనవారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, సైబర్ ఆర్థిక మోసాలకు గురైతే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బి. సునీల్ కుమార్, ఎస్ఐలు అశోక్, సంజయ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరిగుంతం గ్రామంలో ఘనంగా పోచమ్మ గుడి వద్ద దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠ



**సి కె న్యూస్ మెదక్ జిల్లా వరిగుంతం** కొల్చారం మండలం ఆదివారం వరిగుంతం ఊరిలో దుర్గ మాతను అంగరంగ వైభవంగా డప్పు చప్పులతో ఆటపాటలతో నవరాత్రులు స్వాముల ఒక్కపొద్దులు నూతనంగా ఏర్పడిన దుర్గామాత విగ్రహ ప్రతిష్టకు పోచమ్మ గుడి ఆధ్వర్యంలో నూతనంగా పోచమ్మ గుడి దగ్గర మాత విగ్రహ ప్రతిష్ట చేస్తున్నారు దుర్గ మాతకు డిజైన్ తో వేసిన సీరియల్ వల్పులు డెకరేషన్ లింగం విగ్రహం జోరుగా ముస్తాబైన దుర్గామాత ప్రతిష్టించిన డిజైన్తో వేసిన షెడ్డు మరియు సామల నవరాత్రి పూజలు పురస్కరించుకొని ఒక్కపొద్దు నుండి దుర్గ మాతకు కట్టుదిదంగా సామి మాల వేసిన వారు నవరాత్రులు అమ్మవారి పూజలు అందుకుంటామని ముదిరాజ్ సంఘం అసోసియేషన్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు రోజుకు అవతారంలో నవరాత్రులుగా పూజలు చేస్తామని ముదిరాజ్ సంఘం అసోసియేషన్ సభ్యులు

## మృతుడి కుటుంబానికి ఏజేఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 11**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పహిల్వాన్‌పూర్ గ్రామానికి చెందిన శ్యామల ఎల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సహాయం అందించడం ద్వారా ఫౌండేషన్ తన సేవాభావాన్ని చాటుకుంది. మృతుడి కుటుంబ సభ్యులకు పలువురు సానుభూతి తెలియజేశారు.

## మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డికి ఘన నివాళులు



**సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు 11**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పులిగిల్ల గ్రామ మాజీ సర్పంచ్, సీపీఎం సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్‌గా 20 సంవత్సరాల పాటు సేవలందించిన లక్ష్మారెడ్డి గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేశారు. ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడిగా ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన ఆయన సేవలను పలువురు స్మరించుకున్నారు. ఆయన మృతి గ్రామానికి, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి ప్రముఖ న్యాయవాది మామిడి వెంకటరెడ్డి బంధుమిత్రులు అభిమానులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## పొద్దుటూరు గ్రామంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ప్రొద్దుటూరు గ్రామంలోశ్రీ కృష్ణా గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు చాలా ఘనంగా అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారి అలంకరణ పూజా కార్యక్రమాలు అశేష జనవాహిని మధ్య చాలా ఘనంగా నిర్వహించారు
ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదములను స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు దీవెనలు పొందారు

# డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగిస్తాం...



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు





**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం ఆలూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో బాసు హనుమంతు నాయుడు పాల్గొని,ఆయన విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు.... అనంతరం, బాసు హనుమంతు నాయుడు కి కమిటీ సభ్యులు పూలే బొక్కే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు....అదే విధంగా,వితంతువులకు చీరలను పంపిణీ చేశారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు.భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.అటువంటి మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అని అన్నారు...అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడిచి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితో కెసిఆర్ దళిత బంధు పథకంవంటి పథకాలను ఎన్నో అమలు చేశారని గుర్తు చేశారు..... ప్రతి ఒక్కరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని తెలిపారు....
ఈ కార్యక్రమంలో సర్పంచులు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ శ్రీ శ్రీ వాసవి కనకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి

**ఎమ్మెల్యే సతీమణి కి ఆర్యవైశ్య సంఘం మహిళలు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు**



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి దేవాలయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీస్సులు పొందిన జరిగినది. దేవి నవరాత్రి ఉత్సవంలో మొదటి రోజు అమ్మవారికి పంచామృతం తో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందిన ఎమ్మెల్యే సతీమణి ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సతీమణి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ....గద్వాల పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు. అమ్మ వారి ఆశీస్సులు తో గద్వాల నియోజకవర్గం లో సకాలంలో వర్షాలు పడిన రైతులకు పాడిపరిశ్రమ అభివృద్ధికి, వ్యాపారం అభివృద్ధి చెందాలి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించండి అమ్మ వారిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగినది.
అందరికీ ముందుగానే దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు, బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, గద్వాల పట్టణం ఆర్యవైశ్య అధ్యక్షులు ఆలూరు రామయ్య శెట్టి, ఆలయం కమిటీ మజీ డైరెక్టర్ మధుమతి, రాధారెడ్డి, నాయకులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బాలాత్రిపురసుందరి దేవి అలంకారంలో త్రిశక్తి అమ్మవార్లు



**సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు । అక్టోబర్ 11**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని శ్రీ విద్యాపురం హరిహర త్రిశక్తి క్షేత్రంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో మొదటిరోజు మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, బాలాత్రిపురసుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా బాలపూజ, భవానీ మాలల కార్యక్రమాలతో పాటు సాయంత్రం చతుఃషష్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో భిన్నూరి గోపాలకృష్ణ, కమలాకర శర్మ, అనురాధ మనోహరి, శ్రీనివాస గుప్తా, పురోహితులు దత్తాత్రేయ శర్మ, ప్రమోద్ ప్రేమ్‌కుమార్, రాకేశ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## విష్ణువర్ధని రెడ్డి మిత్ర బృందానికి అభినందనలు తెలిపిన,,, కోమటి డి శ్రీనివాసరావు.



**మధిర అక్టోబర్ 11(సికె న్యూస్)ప్రతినిధి.** గుంటూరు జిల్లా మంగళగిరి దాసాంజనేయ గుడి ఆవరణలో ఈరోజు మన బశీగారశీ మూవీ ప్రారంభం నీకీ డైరెక్టర్ విష్ణువర్ధనీడ్డిగారి మిత్ర బృందం ఆహ్వానశీ మేరకు పూజ కార్యక్రమశీలో పల్లుగొన నటినటులకు చిత్రయూనిట్ సభ్యులుకి అభినందనలు తెలిపారు మధిరకు చెందిన వ్యాపారస్తులు కోమటిడి శ్రీనివాసరావు

## కర్ణాటక భారత్ మాల రోడ్డు పై ప్రమాదంలో మృతి చెందిన వారి ప్రార్థివదేహాలకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

### మృతుల కుటుంబాలకు అండగా ఉంటా



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలో ఇందువాసి గ్రామంలో నిన్న కర్ణాటక భారత్ మాల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఏసేపు, నాగన్న ప్రార్థివ దేహాలకు ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందించారు. అన్ని విధాలుగా ప్రభుత్వం తరపున అండగా ఉండాలని బాధ్యత కుటుంబాలకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గారి వెంట మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ కమిటీ సభ్యులు కురుమన్న, నాయకులు రామాంజనేయులు, తిమ్మప్ప, మహబూబ్, సర్పంచ్ తనయుడు, నారాయణ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల లో ఘనంగా జిల్లా దశాబ్ది వేడుకలు....

- కెసిఆర్ గద్వాల జిల్లా ఏర్పాటుతోనే అభివృద్ధి....
- కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి,ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ను సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి
- బాసు హనుమంతు నాయుడు
- మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్
- రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు ,కురవ పల్లయ్య



ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వైయస్సార్ చౌక్ నందు తెలంగాణలో కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జోగులాంబ గద్వాల జిల్లాను ఏర్పాటు చేసి పదేళ్లు పూర్తయిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కేసీఆర్ కి కృతజ్ఞత తెలుపుతూ వారి చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలిసి బాసు హనుమంతు నాయుడు పాలాభిషేకం చేసి,బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు.... అనంతరం, జిల్లా ఏర్పాటుచేసి కెసిఆర్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీని సందర్శించి, అక్కడున్న సిబ్బందితో మాట్లాడి, గులాబీ మొక్కలతో శుభాభినందనలు తెలిపి,జిల్లాను ఏర్పాటు చేసిన కేసీఆర్ ఘనతను వివరించారు....ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నాడు వెనుకబడిన నడిగడ్డ గుండెల్లో.. నేడు గద్వాల జిల్లాగా ఏర్పాటు చేసి ప్రగతి వెలుగులు నింపిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు...సూర్యచంద్రులు ఉన్నంతకాలం.. తెలంగాణలో కేసీఆర్ చేసిన అభివృద్ధి ఆనవాళ్లు ఉంటాయని బాసు హనుమంతు నాయుడు అన్నారు....అభివృద్ధికి నోచుకోని గద్వాలని తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ 2016 అక్టోబర్ 11న జోగుళాంబ తల్లి పేరుతో జోగులాంబ గద్వాల జిల్లాగా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. జిల్లా ఏర్పాటు అనేది ఈ ప్రాంత అభివృద్ధిపై కేసీఆర్ ఎంతో ముందుచూపుతో ఆలోచించి తీసుకున్న నిర్ణయమని పేర్కొన్నారు...గద్వాల జిల్లాను ఏర్పాటు చేసి అభివృద్ధి పథకంలో నడిపిన కేసీఆర్ కి రుణపడి ఉంటామని అని అన్నారు..గద్వాల జిల్లాను ఏర్పాటు చేయడమే కాకుండా జిల్లాకు నూతన కలెక్టరేట్,మెడికల్ కాలేజ్,నర్సింగ్ కాలేజ్, ఎస్పీ ఆఫీస్ అన్ని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లాలోకే తెచ్చి,జిల్లాను మరింత అభివృద్ధి కెసిఆర్ గారి ప్రభుత్వంలో చేశారు అని గుర్తు చేశారు....ఈ కార్యక్రమంలో రాజారెడ్డి,కోటేష్,కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్, సంటెన్న,గువ్వల గోపాల్, నరసింహులు,మోహన్ యాదవ్, కమ్మరి రాము,సర్పంచు సాకి డేవిడ్,యూసఫ్, రామకృష్ణ,లక్ష్మీ కాంత్ రెడ్డి,బీచుపల్లి, చక్రీధర్ రెడ్డి,అల్లపాడు ప్రతాప్, వెంకటేష్ నాయుడు,భరత్ సింహారెడ్డి,రంజిత్ కుమార్, లక్ష్మారెడ్డి,సామెలు, వినయ్,రాముడు, అరవిందు,మాలిక్, నవీన్, యుగేందర్, అంజి,రాము,తిమ్మప్ప, మహేష్, లక్ష్మణ, రంగస్వామి, రాఘవేంద్ర, ప్రవీణ్, తిమ్మారెడ్డి, అశోక్,మరియు నాయకులు యువత తదితరులు పాల్గొన్నారు....

# పత్తి పంటలో గంజాయి సాగు.. 50 గంజాయి మొక్కలు స్వాధీనం

- తలమడుగు మండలం అర్లి గ్రామ శివారులో ఘటన
- గంజాయి మొక్కల విలువ సుమారు రూ.5 లక్షలు
- నిందితుడిపై తలమడుగు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, అరెస్టు, రిమాండ్
- తలమడుగు ఎస్ఐ డి రాధిక



**సికె.న్యూస్..ఆదిలాబాద్** తలమడుగు మండలం అర్లి గ్రామ శివారులోని వ్యవసాయ భూమిలో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని తలమడుగు పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి వ్యవసాయ భూమిలో సాగు చేస్తున్న 50 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ. 5 లక్షలు ఉంటుందని అంచనా. విశ్వసనీయ సమాచారం మేరకు తలమడుగు ఎస్ఐ డి. రాధిక పోలీసు సిబ్బందితో కలిసి అర్లి గ్రామ శివారులోని అనుమానిత వ్యవసాయ భూమిని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో పత్తి పంట మధ్యలో అక్కడక్కడ గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు గుర్తించారు.

**నిందితుడి వివరాలు:**
చింతలపల్లి రాజారెడ్డి (65), o/శీ చింతలపల్లి వెంకటరెడ్డి, అర్లి గ్రామం, తలమడుగు మండలం.

నిందితుడు తనకు చెందిన సర్వే నంబర్ 62/ఆ/1లోని 2 ఎకరాల 23 గుంటల వ్యవసాయ భూమిలో పత్తి పంటతో పాటు ఎవరికీ అనుమానం రాకుండా గంజాయి మొక్కలు సాగు చేసినట్లు పోలీసుల విచారణలో అంగీకరించాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సుమారు 50 గంజాయి మొక్కలను పెంచినట్లు తెలిపాడు. పోలీసులు పంచుల సమక్షంలో 50 గంజాయి మొక్కలను లెక్కించి, వాటికి నంబర్లు వేసి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై నిందితుడిపై కేసు నమోదు చేసి, నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

ప్రభుత్వ నిషేధిత గంజాయి సాగు, విక్రయం, రవాణాకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తలమడుగు ఎస్ఐ డి. రాధిక తెలిపారు. అక్రమ గంజాయి సాగు, విక్రయాలకు సంబంధించిన సమాచారం ఉంటే 8412659973 నంబర్ కు వాట్సాప్ ద్వారా తెలియజేయాలని ఈ నెంబర్ జిల్లా ఎస్పీ గారిచే నిర్వహించబడుతుందని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. గంజాయి పండించిన వారికి ప్రభుత్వ పథకాలు వర్తించకుండా సిఫార్సు చేయడం జరుగుతుందని గంజాయికి దూరంగా ఉంటూ గంజాయి రహిత జిల్లా నిర్మాణానికి, యువత ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు.

# దేవీ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి: జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్



**నారాయణ పేట జిల్లా అక్టోబర్ 11, (సి కే న్యూస్):** దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ ఐపీఎస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 226 దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి నేపథ్యంలో ప్రజలంతా ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరపున అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి దుర్గామాత మండపం వద్ద నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, కనీసం ఇద్దరు బాధ్యతగల వ్యక్తులు 24 గంటల పాటు అందుబాటులో ఉండాలని సూచించారు. మండపాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ పాయింట్ బుక్స్‌లో పోలీసులు తనిఖీల వివరాలు నమోదు చేసే సమయంలో నిర్వాహకులు సహకరించాలని కోరారు. మండపాల వద్ద వాలంటీర్లు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా లేదా అపరిచిత వ్యక్తులు సంచరిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. మండపాలు, కాలనీల పరిసర ప్రాంతాల్లో నిరంతర పోలీస్ పెట్రోలింగ్, బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

దుర్గామాత దర్శనానికి వచ్చే భక్తులకు, ముఖ్యంగా మహిళలు, యువతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన క్యూలైన్లు ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. మండపాల వద్ద విద్యుత్ వైర్లు కిందకు వేలాడకుండా చూసుకోవాలని, షార్ట్ సర్క్యూట్, అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అగ్నిప్రమాద నివారణలో భాగంగా ప్రతి మండపం వద్ద రెండు బకెట్ల నీరు, రెండు బకెట్ల ఇసుక అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో టపాసులు కాల్చడం నిషేధమని, డీజేలకు ఎలాంటి అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. తక్కువ శబ్దంతో కూడిన లౌడ్‌స్పీకర్లను మాత్రమే వినియోగించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రాత్రి 10 గంటలలోపు లౌడ్‌స్పీకర్లను పూర్తిగా నిలిపివేయాలని తెలిపారు.

సోషల్ మీడియాలో మతపరమైన మనోభావాలను దెబ్బతీసేలా, ఇతరులను రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టడం, అనవసరమైన సమాచారాన్ని షేర్ చేయడం చేయరాదని ఎస్పీ హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే అసత్య, నిరాధార వార్తలను ప్రజలు నమ్మవద్దని, వాటిని ఇతరులకు పంపించవద్దని సూచించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై నిఘా ఉంటుందని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనా, అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించినా వెంటనే డయల్ 112కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ కోరారు. ప్రజలు, మండపాల నిర్వాహకులు, వాలంటీర్లు పోలీస్ శాఖకు సహకరించి దేవీ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా విజయవంతం చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

# అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలు





**నారాయణ పేట జిల్లా అక్టోబర్ 11, (సి కే న్యూస్):**
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దామరగిద్ద మండలం కానుకుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 14 రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలను నారాయణపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్,స్థానిక సర్పంచ్ ఎన్. నారాయణ,. దామరగిద్ద మండల విద్యాధికారి సురేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ లు ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలను కానుకుర్తి గ్రామంలో నిర్వహుంచడం ఆనందించదగ్గ విషయం రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులకు కానుకుర్తిగ్రామంలో అన్ని వసతులు కల్పించారని ఏవైనా చిన్నచిన్న లోటుపాట్లు ఉన్న స్థానిక ఆర్గనైజర్లను సంప్రదించాలని కోరారు,వ్యాయమ ఉపాధ్యాయులు ఈ పోటీలను సమర్థవంతంగా నిర్వహించి మన జిల్లాకు మంచిపేరు తీసుకొనిరావలని కోరారు.

ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేష్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో క్రీడలలో యువకులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యం తో పోటీలను ఇక్కడ నిర్వహించడానికి అందరం ముందుకు వచ్చాం అని అన్నారు.

స్థానిక సర్పంచ్ నారాయణ మాట్లాడుతూ మా గ్రామంలో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిచాలని ఉపాధ్యాయులు తెలిపినప్పుసు నేను అన్ని విధాలా సహకారం అందిస్తామని నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి సహకారం,మాజీ డీసీసీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి తోడ్పాటుతో ఈ పోటీలు వింజయవంతంగా నిర్మావహిస్తామని తెలిపారు.

స్థానిక కానుకుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ మాట్లాడుతూ రెజ్లింగ్ పోటీలో పాల్గొనే క్రీడాకారులు క్రీడాస్ఫూర్తి ప్రదర్శించాలని గెలుపోటములు సమానంగా స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నర్సిములు, ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి,పిఆర్టియు జిల్లా అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ యశోద,పేట సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటప్ప,సెక్రెటరీ బాలరాజు,వ్యాయమ ఉపాధ్యాయులు నర్సిములు, రత్నయ్య రామకృష్ణ రెడ్డి,రవి కుమార్,సాయినాథ్,శ్రీనివాస్,అనంత్ సేన,రాజశేఖర్, నర్సింహా,పర్వీన్ బేగం,వేణుగోపాల్,కృష్ణవేణి,నర్సింహారెడ్డి,రాజేష్ లు పాల్గొన్నారు.

## చిన్న నర్సప్పను పరామర్శించిన పాలమూరు డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్ష



**నారాయణ పేట జిల్లా అక్టోబర్ 11,(సి కే న్యూస్):** మహబూబ్‌నగర్‌లోని సుశ్రుత హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నారాయణపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ శ్రీ చిన్న నర్సప్పను శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు శ్రీ సంజీవ్ ముదిరాజ్ పరామర్శించారు. ఈ సందర్భంగా చిన్న నర్సప్ప ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, ఆయనకు అందుతున్న వైద్య చికిత్స వివరాలను తెలుసుకున్నారు. చిన్న నర్సప్ప త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితం గడపాలని సంజీవ్ ముదిరాజ్ ఆకాంక్షించారు. ఆయనకు మెరుగైన వైద్య సేవలు అందించి, అవసరమైన చికిత్సను అందించాలని వైద్యులకు సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బూరమోని చందు యాదవ్,వెంకటేష్, గోపాల్, వేపూరి యాది రెడ్డి, నాసర్ తదితరులు పాల్గొన్నారు

## వరిగుంతం గ్రామంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు.

వరిగుంతం గ్రామంలో ఘనంగా హనుమాన్ గుడి వద్ద నూతన దుర్గామాత విగ్రహ ప్రతిష్ట

సీకే న్యూస్ మెదక్ జిల్లా కొల్చారం మండలం





కొల్చారం మండలం వ్యాప్తంగా ఈరోజు ఆదివారం ప్రతి ఊరిలో దుర్గ మాతను అంగరంగ వైభవంగా డీజే ఆటపాటలతో నవరాత్రులు స్వాముల ఒక్కపొద్దులు నూతనంగా ఏర్పడిన దుర్గామాత విగ్రహ ప్రతిష్టకు హనుమాన్ మందిర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా హనుమాన్ గుడి దగ్గర నూతనంగా దుర్గ మాత విగ్రహ ప్రతిష్ట చేస్తున్నారు దుర్గ మాతకు డిజైన్ తో వేసిన సీరియల్ వల్బులు డెకరేషన్ లింగం విగ్రహం జోరుగా ముస్తాబైన దుర్గామాత ప్రతిష్టించిన డిజైన్తో వేసిన షెడ్డు మరియు సామల నవరాత్రి పూజలు పురస్కరించుకొని ఒక్కపొద్దు నుండి దుర్గ మాతకు కట్టుదిదంగా సామి మాల వేసిన వారు నవరాత్రులు అమ్మవారి పూజలు అందుకుంటామని హనుమాన్ మందిర్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు రోజుకు అవతారంలో నవరాత్రులుగా పూజలు చేస్తామని హనుమాన్ మంది యూత్ అసోసియేషన్ సభ్యులు

హనుమాన్ కమిటీ ఉత్సవ వారి ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు చాలా ఘనంగా అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారి అలంకరణ పూజా కార్యక్రమాలు అశేష జనవాహిని మధ్య చాలా ఘనంగా నిర్వహించారు

ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదములను స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు దీవెనలు పొందారు

## దుర్గాదేవి నవరాత్రి పూజా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

**శాకంబరీ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ.**

**జిల్లా ప్రజలందరికీ దుర్గా నవరాత్రి శుభాకాంక్షలు.**

**భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి.**



**సికె.న్యూస్. ప్రతినిధి అతిలాబాద్** ఆదివారం సాయంత్రం ఆదిలాబాద్ పట్టణంలోని బుక్తాపూర్‌లో ఉన్న శాకంబరీ మాత ఆలయం లో మరియు ఆలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గా దేవి నవరాత్రి పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల మహాజన్ ఐపీఎస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఎదురుగా ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ దుర్గా నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. దుర్గా నవరాత్రులు భక్తి, ఆధ్యాత్మికత, శక్తి ఆరాధనకు ప్రతీకలని, ఈ పవిత్ర పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయాలకు వచ్చే భక్తులు భక్తి భావంతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని, పండుగ వాతావరణాన్ని ఆనందంగా ఆస్వాదించాలని తెలిపారు. ఉత్సవాల నిర్వహణలో నిర్వాహకులు, భక్తులు పరస్పర సహకారంతో వ్యవహరిస్తూ ప్రశాంతమైన వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.